## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

సంపుటి: 03 సంచిక : 09 శనివారం, 3 ఆగస్టు, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8 వెల: రూ.2




## తెలంగాణలో జాబ్ క్యాలెండర్ విడుదల

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేసింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అసెంబ్లీలో ప్రకటించారు. గత ప్రభుత్వంలో ప్రశ్నాపత్రాల లీకేజీ వల్ల విద్యార్థులు, అభ్యర్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని.. పేపర్ లీక్ కారణంగా రెండుసార్లు గ్రూప్-1 రద్దయ్యిందని భట్టి విక్రమార్క అన్నారు. ఉద్యోగుల భర్తీ అంశంలో అధికారులతో రెండు కమిటీలు వేశారని.. ఇప్పటి వరకు 32 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం.. మరో 13వేల ఖాళీలను గుర్తించామని డిప్యూటీ సీఎం అన్నారు. విద్యార్థుల ఇబ్బందులను పరిగణలోకి తీసుకుని పోటీ పరీక్షలను వాయిదా వేశామని.. 2024-25 జాబ్ క్యాలెండర్ ప్రకటన చేస్తున్నామని భట్టి విక్రమార్క తెలిపారు.

**నోటిఫికేషన్లు.. పోస్టుల భర్తీ ఇలా..**

గ్రూప్-1 పరీక్షలు అక్టోబరులో, గ్రూప్-2ను డిసెంబరులో, గ్రూప్-3 నవంబరులో నిర్వహించనున్నట్లు భట్టి వెల్లడించారు. ల్యాబ్ టెక్నీషియన్, నర్సింగ్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి సెప్టెంబర్‌లో నోటిఫికేషన్ విడుదల కానుంది. నవంబర్‌లో పరీక్షలు నిర్వహించనున్నారు. విద్యుత్ శాఖలోని

(మిగతా 2వ పేజీలో)

# నేడు అమెరికాకు సీఎం రేవంత్‌రెడ్డి

### న్యూయార్క్, వాషింగ్టన్ డీసీ, శాన్‌ఫ్రాన్సిస్కో, డల్లాస్, దక్షిణకొరియాలో పర్యటన

**సీఎంతో పాటు పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు పయనం**

**రాష్ట్రానికి పెట్టుబడులపై ప్రముఖ వ్యాపార, వాణిజ్య సంస్థల ప్రతినిధులతో వరుస సమావేశాలు**

హైదరాబాద్: రాష్ట్రానికి కొత్త పెట్టుబడులను ఆకర్షించడంలో భాగంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి శనివారం అమెరికా, దక్షిణ కొరియా పర్యటనలకు వెళ్లనున్నారు. పరిశ్రమలు, ఐటీ శాఖమంత్రి డి.శ్రీధర్‌బాబు కూడా ఆయనతో వెళ్తున్నారు. శనివారం ఉదయం 4.35 గంటలకు శంషాబాద్ విమానాశ్రయం నుంచి బయల్దేరి మధ్యాహ్నం 2.25 గంటలకు న్యూయార్క్ విమానాశ్రయానికి చేరుకుంటారు. ఈనెల 4న న్యూజెర్సీలో జరిగే ప్రవాస తెలంగాణీయులతో జరిగే సమావేశంలో పాల్గొంటారు. 5, 6 తేదీల్లో న్యూయార్క్‌లో వ్యాపార, వాణిజ్య సంస్థల ప్రతినిధులతో సమావేశమై రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలపై చర్చిస్తారు. 6న పెప్సికో, హెచ్‌సీఏ కంప్యూటర్స్ ప్రతినిధులతో భేటీ అవుతారు. మధ్యాహ్నం వాషింగ్టన్ డీసీకి చేరుకుని అక్కడ ప్రపంచ బ్యాంక్ ప్రతినిధులతో సమావేశం కానున్నారు. 7న డల్లాస్‌లో వ్యాపార సంస్థల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించనున్నారు. అదే రోజు అక్కడ గాంధీ స్మృతి కేంద్రాన్ని సందర్శిస్తారు. 8న శాన్‌ఫ్రాన్సిస్కోలో యాపిల్ ఉత్పాదక బృందం, ట్రైనెట్ సీఈఓ, ఇతర వ్యాపార సంస్థల ప్రతినిధులతో భేటీ అయి చర్చించనున్నారు. 9న గూగుల్, అమెజాన్ తదితర సంస్థల ప్రతినిధులతో సమావేశం అవుతారు. శాన్‌ఫ్రాన్సిస్కోలో



సాయంత్రం జరిగే ప్రవాస తెలంగాణీయుల భేటీలో పాల్గొంటారు. 10న శాన్‌ఫ్రాన్సిస్కో నుంచి బయల్దేరి 11న దక్షిణ కొరియా రాజధాని సియోల్‌కు చేరుకుంటారు. 12, 13 తేదీల్లో ఎల్‌జీ, శామ్‌సంగ్‌తో పాటు ఇతర వ్యాపార సంస్థల ప్రతినిధులతో భేటీ అయి పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై

(మిగతా 2వ పేజీలో)



## బజారుభాషతో రేవంత్ పైశాచిక ఆనందం

**ముఖ్యమంత్రి మగాడైతే సిటీ సెంట్రల్ లైబ్రరీకి రావాలి**

**కాంగ్రెస్ నేతలను నిరుద్యోగులు తన్ని తరుముతారు**

**ఒక్క ఉద్యోగం ఇచ్చినా మేమంతా రాజీనామా చేస్తాం**

**గన్‌పార్క్ వద్ద బీఆర్ఎస్ ఆందోళనలో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

హైదరాబాద్: జాబ్ కేలండర్‌పై చర్చించాలని అడిగిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను పార్టీ మారినవారితో బజారుభాషలో తిట్టిస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పైశాచిక ఆనందం పొందుతున్నాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శాడిస్ట్ సీఎం రేవంత్ అందరినీ ఉసిగొల్పుతూ దిగజారుడు..దివాలాకోరుతనంతో వ్యవహరిస్తున్నాడని మండిపడ్డారు. శాసనసభలో ఇది చీకటిరోజు అని, అధికార పక్షం బజారుభాష వినలేక సభ నుంచి బయటకు వచ్చేశామన్నారు. బోగస్ జాబ్ కేలండర్ పేరిట మోసగిస్తున్న కాంగ్రెస్ నాయకులను యువత ఎక్కడికక్కడ నిలదీసి కొట్టాలన్నారు. గన్‌పార్కు అమరుల స్తూపం వద్ద కేటీఆర్ శుక్రవారం మీడియాతో మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికలకు

(మిగతా 2వ పేజీలో)

# అమరావతి వైభవం!

**కరకట్టపై సెంట్రల్ డివైడర్‌తో 4 లైన్ల రోడ్డు.. ఇన్నర్, ఔటర్ రింగ్‌లు, ఈస్టర్న్, వెస్టర్న్ బైపాసలు**

**రాజధానిలో నిర్మాణ పనులు ఇక పరుగులు.. టాప్ 10 కాలేజీలు, ఆస్పత్రులు వచ్చేలా కృషి**

**సంపద కేంద్రంగా రాజధానిలో నిర్మాణాలు.. అందుకు కలిసొచ్చే సంస్థలకే భూములు**

**గతంలో భూములు తీసుకున్న సంస్థలతో మాట్లాడతా.. యాక్టివ్‌గా ఉంటే మరో చాన్స్**

**సీఆర్డీయే పరిధి యథాతథం.. రైతులకు కౌళ్లు, భూమిలేని కూలీలకు పింఛన్లు**

**మరో ఐదేళ్ల పాటు పొడిగింపు.. ఆఫీసులపై సంస్థలకు మరో రెండేళ్ల గడువు**

### సీఆర్డీయేతో భేటీలో చంద్రబాబు కీలక నిర్ణయం



అమరావతి, ఆగస్టు 2 : నవ్యాంధ్ర రాజధాని అమరావతి పనులు చకచకా సాగేందుకు సర్వం సిద్ధమవుతోంది. ముందుగా నిర్ణయించిన ప్రణాళిక ప్రకారం రాజధాని పరిధిలో 'నవ నగరాల' నిర్మాణం జరగనుంది. సీఆర్డీయే పరిధిని యథాతథంగా కొనసాగించాలని కొత్త సర్కారు నిర్ణయించింది. అమరావతి సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన శుక్రవారం సీఆర్డీయే 36వ అథారిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రధానంగా 12 అంశాలపై అధికారులతో చంద్రబాబు చర్చించారు. అమరావతిని ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చేందుకు ఎటువంటి సంస్థలను ఆహ్వానించాలి....ఎవరికి భూములు కేటాయించాలి అనే అంశంపైనా ముఖ్యమంత్రి చర్చించారు. దేశంలోని టాప్ 10లోని కాలేజీలు, ఆస్పత్రులు అమరావతిలోనే ఏర్పాటు కావాలన్నారు. కరకట్టపై సెంట్రల్ డివైడర్‌తో నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణం కొనసాగుతుందని తెలిపారు. అమరావతిని అనుసంధానించేలా కృష్ణా నదిపై నాలుగు బ్రిడ్జిలు ఐకానిక్‌గా నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని, ఇబ్రహీంపట్నం వద్ద ఐకానిక్ బ్రిడ్జిపై మరోసారి అధ్యయనం చేస్తామని తెలిపారు. సమీక్ష వివరాలను పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ మీడియాతో పంచుకున్నారు. ఆయన తెలిపిన ప్రకారం ఈ సమీక్షలో చంద్రబాబు పేర్కొన్న విషయాలివి...

**పనులు వేగవంతం...**

"కోర్ క్యాపిటల్ సిటీ పరిధి 217 చదరపు కిలోమీటర్లు. సిటీలో తూర్పు నుంచి పడమరకు ఒక రహదారి గ్రిడ్‌ను ఏర్పాటు చేసి దాన్ని జాతీయ రహదారికి అనుసంధానిస్తాం. ప్రతి కిలోమీటర్‌కు ఒక రోడ్డు ఉంటుంది. ఇందులో ఈ-5, 11, 13, 15 రోడ్లను నేషనల్ హైవేకు కలిపేలా చర్యలు తీసుకుంటాం. ఒక సంవత్సరంలో వాటిని

(మిగతా 2వ పేజీలో)



## ధరణి' పేర ఓ పెద్దమనిషి దగా చేశారు!

**అదో మాయదారి పోర్టల్.. ఇద్దరు రూపొందించారు**

**రైతుల పాలిట అదో శాపం.. ఆత్మహత్యలూ జరిగాయి**

**ఇళ్లలో చిచ్చుపెట్టిన దొరలు.. గడీలు నింపుకొన్నారు**

**'ధరణి' స్థానంలో రైతు నేస్తంగా ఉండేలా వ్యవస్థ**

**ఇది దేశంలోనే ఓ గొప్ప రెవెన్యూ చట్టం: పొంగులేటి అసెంబ్లీలో చర్చ**

**'ధరణి' స్థానంలో రైతు నేస్తంగా ఉండేలా వ్యవస్థ: పొంగులేటి**

హైదరాబాద్, ఆగస్టు 2 : గత ప్రభుత్వంలో 'ధరణి' పేర ఓ పెద్ద మనిషి ప్రజలను దగా చేశారని, ఆ పోర్టల్ రైతుల పాలిట శాపంగా, భూతంగా మారిందని పరోక్షంగా మాజీ సీఎం కేసీఆర్‌ను ఉద్దేశించి రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి

(మిగతా 2వ పేజీలో)

# కేంద్ర-రాష్ట్రాల మధ్య వారధిగా గవర్నర్లు

### గిరిజనుల సంక్షేమానికి కృషి చేయాలి

### ఢిల్లీలో గవర్నర్ల సదస్సులో మోదీ పిలుపు




న్యూఢిల్లీ, ఆగస్టు 2 : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమర్థవంతమైన వారధి నిర్మించేందుకు గవర్నర్లు కీలక పాత్ర పోషించాలని ప్రధాని మోదీ అన్నారు. శుక్రవారం రాష్ట్రపతి భవన్‌లో గవర్నర్ల సదస్సునుద్దేశించి ఆయన ప్రసంగించారు. అణగారిన వర్గాలకు న్యాయం లభించే విధంగా ప్రజలు, సామాజిక సంస్థలతో సంప్రదింపులు జరపాలని సూచించారు. గవర్నర్ పదవి రాజ్యాంగ పరిధిలోనే ప్రజలకు సేవ చేసేందుకు ఏర్పర్చిన ముఖ్యమైన వ్యవస్థ అని ఆయన అన్నారు. ముఖ్యంగా ఆదివాసీ ప్రజల ప్రయోజనాలకు గవర్నర్లు తోడ్పడాలని చెప్పారు. గవర్నర్ల సదస్సును ప్రారంభించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము.....జాతీయ లక్ష్యాలు సాధించేందుకు తోడ్పడాలని గవర్నర్లకు పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర సంబంధాలను బలోపేతం చేసేందుకే కాక, సామాన్యులకు సంక్షేమ కార్యక్రమాలు చేరేందుకూ కృషి చేయాలన్నారు. క్రిమినల్ న్యాయవ్యవస్థకు సంబంధించిన కొత్త చట్టాలతో న్యాయ వ్యవస్థలో కొత్త అధ్యాయం ప్రారంభమైందని ఆమె చెప్పారు. ప్రజాస్వామ్యం సాఫీగా పనిచేయాలంటే కేంద్ర ఏజెన్సీలు అన్ని రాష్ట్రాల్లో

(మిగతా 2వ పేజీలో)

## తెలంగాణలో జాబ్ క్యాలెండర్ విడుదల

వివిధ ఇంజినీరింగ్ ఉద్యోగాల కోసం అక్టోబర్‌లో నోటిఫికేషన్ విడుదల కానుంది. వచ్చే ఏడాది జనవరిలో నియామక పరీక్షలు నిర్వహించనున్నారు. నవంబర్‌లో టెట్ నోటిఫికేషన్ విడుదల చేసి వచ్చే ఏడాది జనవరిలో పరీక్షలు జరపనున్నారు. వివిధ శాఖల్లో గెజిటెడ్ ఉద్యోగాల కోసం వచ్చే ఏడాది జనవరిలో నోటిఫికేషన్ విడుదల చేస్తారు. ఏప్రిల్‌లో పరీక్షలు నిర్వహిస్తారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. ఏప్రిల్‌లో పరీక్షలు నిర్వహించనున్నారు. ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఉద్యోగాలకు వచ్చే ఏడాది ఫిబ్రవరిలో నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. మేలో పరీక్షలు జరపనున్నారు. గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష వచ్చే ఏడాది జులైలో నిర్వహించనున్నారు. ఎస్సై, పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం వచ్చే ఏడాది ఏప్రిల్‌లో నోటిఫికేషన్ విడుదల చేసి ఆగస్టులో పరీక్షలు నిర్వహించనున్నారు. డిగ్రీ కళాశాలల్లో అధ్యాపకులు, ఫిజికల్ డైరెక్టర్లు, లైబ్రేరియన్ పోస్టులకు వచ్చే ఏడాది జూన్‌లో నోటిఫికేషన్ ఇవ్వనున్నారు. సెప్టెంబర్‌లో పరీక్షలు జరపనున్నారు. వచ్చే ఏడాది మేలో మరోసారి గ్రూపు2 నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. అక్టోబర్‌లో పరీక్షలు జరపనున్నారు. వచ్చే ఏడాది జులైలో గ్రూప్-3 నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. నవంబర్‌లో పరీక్షలు జరపనున్నారు. సింగరేణిలో పలు ఉద్యోగాల కోసం వచ్చే ఏడాది జులైలో నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. నవంబర్‌లో పరీక్షలు నిర్వహించనున్నారు.

## నేడు అమెరికాకు సీఎం రేవంత్‌రెడ్డి

చర్చించనున్నారు. 13న రాత్రి 11.50 గంటలకు సియోల్ నుంచి బయల్దేరి 14న ఉదయం 10.50 గంటలకు హైదరాబాద్‌కు చేరుకుంటారు.

### సీఎం రేవంత్‌తో ఆనంద్ మహీంద్రా భేటీ

రాష్ట్రంలో కొత్తగా స్థాపించనున్న యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీలో ఆటోమోటివ్ విభాగాన్ని ప్రారంభించేందుకు మహీంద్రా అండ్ మహీంద్రా గ్రూపు చైర్మన్ ఆనంద్ మహీంద్రా ముందుకొచ్చారు. ఈమేరకు శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డితో జూబ్లీహిల్స్ నివాసంలో ఆనంద్ మహీంద్రా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో కొత్త పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై చర్చించారు. త్వరలోనే యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ పరిశీలనకు తమ కంపెనీ బృందాన్ని పంపిస్తామని సీఎంకు తెలిపారు. అలాగే హైదరాబాద్‌లో క్లబ్ మహీంద్రా హాలీడే రిసార్ట్ విస్తరణకు ముందుకొచ్చారు.



## బజారుభాషతో రేవంత్ పైశాచిక ఆనందం

ముందుకు హైదరాబాద్ అశోక్‌నగర్‌కు వచ్చిన రాహుల్‌గాంధీ అధికారంలోకి వచ్చిన తొలిఏడాదే 2లక్షల ఉద్యోగాలు ఇస్తామని డ్రామా చేశారన్నారు. దమ్ముంటే రాహుల్‌గాంధీ, రేవంత్ అశోక్‌నగర్‌కు వచ్చి ఒక్క ఉద్యోగం ఇచ్చినట్టు రుజువు చేసినా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలందరమూ రాజీనామా చేస్తామని చెప్పారు. రేవంత్ మగాడైతే సిటీ సెంట్రల్ లైబ్రరీకి రావాలంటూ సవాల్ చేశారు. మార్పు పేరిట నిరుద్యోగులను మభ్య పెట్టిన రేవంత్‌ను తన్ని తరమడం ఖాయమని కేటీఆర్ హెచ్చరించారు. జాబ్ కేలండర్‌పై అసెంబ్లీలో చర్చించకుండా ప్రభుత్వం పారిపోయినందునే గన్‌పార్క్ వద్ద నిరసన తెలుపుతున్నామన్నారు. అసెంబ్లీ చరిత్రలో ఇది బ్లాక్ డే అని ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. ఇందిరమ్మ రాజ్యంతో మహిళా ఎమ్మెల్యేలను అవమానించేలా సభా నాయకుడే తిట్టిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే దానం నాగేందర్ రౌడీషీటర్ భాషతో కన్నతల్లులను అవమానించేలా మాట్లాడుతున్నాడని, ఉద్యమ సమయంలోనూ ఇలాగే మాట్లాడాడని చెప్పారు. హైదరాబాద్ ఏమైనా ఆయన జాగీరా అని ప్రశ్నిస్తూ, దానం నాగేందర్ సభ్యత్వాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ జాబ్ కేలండర్‌పై అసెంబ్లీలో డిప్యూటీ సీఎం చేసిన ప్రకటన చిత్తు కాగితంలా ఉందన్నారు. అశోక్‌నగర్‌కు సమయం, తేదీ చెబితే..తామూ వస్తామని, కాంగ్రెస్ బెదిరింపులకు భయపడేది లేదని హరీశ్‌రావు స్పష్టం చేశారు. సభ్య సమాజం తలదించుకునేలా మాట్లాడిన దానం నాగేందర్‌పై స్పీకర్ చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి డిమాండ్ చేశారు. అసెంబ్లీలో అసభ్యకరంగా మాట్లాడిన దానం నాగేందర్ రాజీనామా చేయాలని ఎమ్మెల్యే కోవ లక్ష్మి డిమాండ్ చేశారు. పోస్టులు పెంచాలని అడుగుతున్న నిరుద్యోగులపై లాఠీచార్జ్ చేస్తూ కేసులు పెడుతున్నారని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. జాబ్ కేలండర్‌పై చర్చించాలంటూ స్పీకర్ పోడియం వద్ద నిరసన తెలుపుతున్న తమ పార్టీ ఎమ్మెల్యేలపై ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ మండిపడింది. అయితే దానం వ్యాఖ్యలపై స్పీకర్ స్పందించక పోవడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సమావేశ మందిరం నుంచి మూకుమ్మడిగా బయటకు వచ్చారు. లాబీలోని బీఆర్ఎస్ ఎల్పీ కార్యాలయంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో భేటీ అయ్యారు.



## కేంద్ర-రాష్ట్రాల మధ్య వారధిగా గవర్నర్లు

సమన్వయంతో పనిచేయాలని, ఇందుకు ఏ విధంగా కృషి చేయాలో రాజ్యాంగాధినేతలుగా గవర్నర్లు సూచించాలని ఆమె కోరారు. రాష్ట్రాల్లో చాన్సలర్లుగా కూడా గవర్నర్లు బాధ్యతలు నిర్వర్తిస్తున్నందువల్ల నూతన విద్యావిధానం సూచించిన సంస్కరణలు అమలు అయ్యేలా చూడాలని సూచించారు. సహజ వ్యవసాయ విధానాలను పెంపొందించేందుకు రాజ్‌భవన్లు మార్గదర్శకం కావాలని చెప్పారు. ఉపరాష్ట్రపతి జగదీప్ ధంఖడ్, హోంమంత్రి అమిత్‌షా కూడా రెండు రోజుల సదస్సులో తొలిరోజు ప్రసంగించారు. అభివృద్ధి పనులకు ఊతం ఇచ్చేందుకు ఆశావహ జిల్లాలు, చైతన్యవంతమైన గ్రామాలను సందర్శించాలని అమిత్ షా....గవర్నర్లను కోరారు.

# అమరావతి వైభవం!

పూర్తి చేస్తాం. కొండలు ఉన్న చోట వాటి పక్క నుంచి ఈరోడ్లను నేషనల్ హైవేకు కలపాలి. అమరావతిలో నిర్మించే ఇన్నర్, అవుటర్ రింగ్ రోడ్ల ద్వారా కృష్ణానదిపై నాలుగు ఐకానిక్ బ్రిడ్జిలు నిర్మిస్తాం. ఇప్పటికే నదిపై రెండు సాధారణ బ్రిడ్జీలు ఉండగా, మరొకటి త్వరలో అందుబాటులోకి వస్తుంది. అవుటర్ రింగ్ రోడ్డు కేంద్రం నిర్మిస్తే, ఇన్నర్‌ను మన ప్రభుత్వం నిర్మిస్తుంది. అమరావతిలో వెస్ట్రన్, ఈస్ట్రన్ బైపాసలు వస్తున్నాయి. ఇప్పటికే చేపట్టిన ఈస్ట్రన్ బైపాస్ రోడ్డు త్వరలో పూర్తి అవుతుంది"

### సంపద కేంద్రంగా అమరావతి..

"గతంలో 130 సంస్థలకు జరిగిన భూ కేటాయింపులు, వాటి ప్రస్తుత పరిస్థితిపై అధికారులు దృష్టి సారించాలి. గతంలో ల్యాండ్ పొందిన వాళ్లు మళ్లీ ఎన్ని రోజుల్లో నిర్మాణాలు చేపట్టాలనేది స్పష్టత ఉండాలి. సంపద సృష్టి కేంద్రంగా అమరావతి ప్రాంతాన్ని మార్చే వారికే భూ కేటాయింపులు జరపాలి. గతంలో జరిపిన భూ కేటాయింపులపై పునఃసమీక్షించి, ఆసక్తి చూపే సంస్థలకే అవకాశం ఇవ్వాలి. ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణం, నాలుగు లైన్లుగా కరకట్ట రోడ్డు విస్తరణపై ముందుకెళ్లాలి. భూసమీకరణకు సహకరించి భూములిచ్చిన రైతులకు ఇచ్చే కౌలును, భూమి లేని రైతు కూలీలకు ఇచ్చే పింఛన్లను మరో ఐదేళ్లు పొడిగించాలి. గతఐదేళ్ల కాలంలో రైతులు పడిన కష్టాలను దృష్టిలో ఉంచుకుని ఈనిర్ణయం తీసుకున్నాం. వారికి ఇచ్చే మొత్తంలోనూ మార్పు ఏమీ లేదు"

### తిరిగి హ్యాపీ నెస్ట్

"రాజధానిలో భూములు కేటాయించిన సంస్థలకు తమ కార్యాలయాలు ఏర్పాటు చేసేందుకు మరో రెండేళ్లపాటు గడువును పొడిగించాం. సోమ, మంగళవారాల్లో రాజధానిలో జంగిల్ క్లియరెన్స్ పనులు ప్రారంభం అవుతాయి. హ్యాపీనెస్ట్ ప్రాజెక్టును తిరిగి ప్రారంభిస్తాం. గతంలో సీఆర్డీఏలో 778 మంది ఉద్యోగులను నియమించగా, ఇప్పుడు 249 మంది ఉద్యోగులు ఉన్నారు. మిగిలిన వారిని కూడా తీసుకునేందుకు అనుమతించాం. గతంలో సీఆర్డీఏ కోసం 47 మంది కన్సల్టెంట్లను తీసుకున్నాం. వారిలో 15 మంది కన్సల్టెన్సీల పనులు పూర్తి కాగా, మిగిలిన వారిని అథారిటీకి తీసుకొంటాం"

### సీఆర్డీఏ పరి?ధిలో మార్పులేదు..

"8,352.69 చదరపు కిలోమీటర్ల పరిధిలో సీఆర్డీయే ఉండేలా గతంలో తీసుకున్న నిర్ణయంలో మార్పు ఉండదు. ఆ పరిధిని గత ప్రభుత్వం 6993.24 చదరపు కిలోమీటర్లకు కుదించింది. అయితే పాతవిధానమే కొనసాగుతుంది. సీఆర్డీఏ నుంచి ఎక్కువ భాగం తీసేసి గత ప్రభుత్వం . పల్నాడు, బాపట్ల అథారిటీలు ఏర్పాటుచేసింది. ఆ అథారిటీలు ఉంటాయి. కానీ వాటిలోని సీఆర్డీఏ భాగాన్ని వెనక్కి తీసుకొంటాం""



### ఆ గ్రామాలు మళ్లీ కోర్ క్యాపిటల్‌కు..

గతంలో కోర్ క్యాపిటల్ సిటీ 217 చదరపు కిలోమీటర్లు ఉండేలా మాస్టర్ ప్లాన్‌ను తయారుచేశాం. ఇందులో 54 చదరపు కిలోమీటర్ల పరిధిలో ఉన్న నాలుగు గ్రామాలను గత ప్రభుత్వం మంగళగిరి మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం చేసింది. మాస్టర్ ప్లాన్‌ను గందరగోళానికి గురిచేసింది. మేం దాన్ని తిరిగి సరిచేశాం. ఆ నాలుగు గ్రామాలను తిరిగి కోర్ క్యాపిటల్‌లో కలుపుతున్నాం. సీడ్ క్యాపిటల్ నిర్మాణం విషయంలో సింగపూర్ ప్రభుత్వంతో ఉన్న ఒప్పందాన్ని గత ప్రభుత్వం రద్దు చేసింది. తిరిగి సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధులతో సంప్రదింపులు మేం చర్చలు జరుపుతాం. అమరావతిలో నిర్మాణంలో ఉన్న అధికారులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల భవనాల పటిష్టతను పరిశీలించాలని హైద్రాబాద్ ఐఐటీని కోరాం"

### కరకట్ట రోడ్డు నాలుగులైన్లు.,...

కరకట్టపై సెంట్రల్ డివైడర్‌తో నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణాన్ని ,గతంలో మేం ప్రతిపాదించాం. అయితే, గత ప్రభుత్వం ఆ రోడ్డును రెండు లైన్లకు కుదించింది. గతంలో నిర్ణయించినట్లుగానే కరకట్ట రోడ్డు నిర్మాణాన్ని త్వరితగతిన చేపడతాం. క్యాపిటల్ సిటీ ఎంత వరకు ఉంటే కరకట్ట రోడ్డు అంత వరకు ఉంటుంది. గతంలో మేం దీనిపై టెండర్లు పిలిచాం. ఆ తర్వాత ప్రభుత్వం మారింది. వాటికి తిరిగి టెండర్లు పిలుస్తాం. కేంద్రప్రభుత్వ సంస్థలు తమ కార్యాలయాలు నిర్మించుకునేలా చూడాలని రాష్ట్ర ఎంపీలందరికీ సంస్థల వారీగా బాధ్యతలు అప్పగించాలి. ఆర్-5 జోన్ విషయం కోర్టులో ఉన్న నేపథ్యంలో లీగల్ గా అధికారులు దానిపై అధ్యయనం జరపాలి" అని చంద్రబాబు ఆదేశించారు.

# ధరణి' పేర ఓ పెద్దమనిషి దగా చేశారు!



శ్రీనివాసరెడ్డి విమర్శించారు. ఇద్దరు వ్యక్తులు గదిలో కూర్చుని విప్లవాత్మక మార్పు అంటూ మోసపూరితంగా ధరణి పోర్టల్ తెచ్చారని, అప్పట్లో ఆ పోర్టల్ దృతరాష్ట్ర కౌగిలిలో చిక్కుకున్నదని పేర్కొన్నారు. ఒకప్పుడు భూమికి సంబంధించి రైతుకు ఏ కష్టం వచ్చినా రెవెన్యూ కార్యాలయాల్లో ప రిష్కారం దొరికేదని.. ధరణి వచ్చాక రైతులు కోర్టుల చుట్టూ తిరిగే పరిస్థితి వచ్చిందని.. కొందరు ఆత్మహత్యలూ చేసుకున్నారని, ధరణి ఓ మాయదారి పోర్టల్ అని అన్నారు. ధరణి పేరుతో మాయమైన భూములన్నింటినీ బయటకు తీస్తామని, పేదవారి దగ్గర గత ప్రభుత్వం లాక్కున్న ఆస్తులన్నింటినీ తిరిగి మళ్లీ పేదవారికి అందిస్తామని చెప్పారు. సమస్యల కారణంగా రైతులు కన్నీరు పెట్టుకోవడంతోనే మీరు అక్కడ కూర్చోవాల్సి వచ్చింది అని బీఆర్ఎస్ సభ్యులను ఉద్దేశించి అన్నారు. తెలంగాణలో 'భూ హక్కు లు - భూసంస్కరణలు' అనే అంశంపై శుక్రవారం శాసనసభలో లఘు చర్చను చేపట్టగా మంత్రి పొంగులేటి మాట్లాడారు. "రాష్ట్రాన్ని ఉద్ధరిస్తున్నట్లు, ఈ దేశానికి అదేదో ఆదర్శమైనట్లు అప్పటి ప్రభుత్వం తెచ్చిన ధరణి పోర్టల్ వల్ల రాష్ట్రంలోని 10,954 రెవెన్యూ గ్రామాల్లో సమస్య లేని గ్రామం అంటూ లేదు. ప్రతి గ్రామంలోనూ భూ సమస్యలు పుట్టుకొచ్చాయి. ప్రజల మధ్య, కుటుంబాల్లో ధరణి రూపంలో చిచ్చుపెట్టిన దొర లు.. రూ.వేల కోట్లు దోచుకుని, తమ గడీలను ధన రాశులతో నింపుకొన్నారు. ఫలితంగా వారికి రాష్ట్రంలోని ప్రతి కుటుంబం ఉసురు తగిలింది. ఇప్పుడా ఆ దొర.. తన గడీలోనే బందీ అయ్యారు. ప్రజలకు తన మోహాన్ని చూపలేక దాక్కున్నారు" అని కేసీఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఆ పెద్దమనిషి చేసిన పాప ఫలితమే రైతులకీ దుస్థితి అని పేర్కొన్నారు. ధరణి వల్ల ఏర్పడిన భూసమస్య పరిష్కారానికి బిక్క చిక్కిన రైతులు అధికారుల చుట్టూ, కోర్టుల చుట్టూ చెప్పులరిగేలా తిరిగారని పేర్కొన్నారు. ప్రజల ఆలోచనలు, ఆకాంక్షలకు అనుగుణంగా చట్టాలు తేవాలేగానీ.. కుట్ర పూరితంగా, మోసపూరితంగా ఉండకూడదన్నారు. భూ రికార్డుల ప్రక్షాళన సమయంలో సుమారు 18 లక్షల ఎకరాలను చిన్న చిన్న కారణాలతో రికార్డులకు ఎక్కించకుండా పక్కన పెట్టారని తెలిపారు. ధరణి వల్ల దాదాపు 30 లక్షల మంది రైతులు ?బాధితులుగా మారారన్నారు. ధరణి సమస్యల పరిష్కారానికి 20 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని వివరించారు. అందుకే సమస్యలను పరిష్కరించి, రైతుల కళ్లలో ఆనందాన్ని చూడాలన్నదే తమ ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు. ఈ విషయమై విస్తృత కసరత్తు చేస్తున్నామని పేర్కొన్నారు. ధరణి స్థానంలో కొత్త వ్యవస్థను తేబోతున్నామని, అది పూర్తిగా రైతు నేస్తంగా ఉండబోతున్నదని తెలిపారు. పూర్తిగా రైతు విశ్వాసాన్ని చూరగొనే క్రమంలో అందరి సలహాలనూ వింటామని, బీఆర్ఎస్ పార్టీ మంచి సలహాలిచ్చినా స్వీకరిస్తామని అన్నారు. గడీలు దాటని దొరవారు చెప్పినా వింటామని కేసీఆర్‌ను ఉద్దేశించి ఎద్దేవా చేశారు. ప్రస్తుతం ప్రజల ప్రభుత్వం అధికారంలోకి వచ్చినందున.. దేశంలోనే ఒక గొప్ప, ఆదర్శవంతమైన రెవెన్యూ చట్టాన్ని తీసుకురాబోతున్నామని తెలిపారు. విస్తృత ప్రజాభిప్రాయం, అసెంబ్లీలో చర్చ తర్వాత ఈ కొత్త చట్టాన్ని తీసుకొస్తామన్నారు.

### పైలెట్ ప్రాజెక్టుగా యాచారం.. సాగర్‌లోని ఓ మండలంలో

ధరణిలో లోపాలను పరిష్కరించేందుకు పైలట్ ప్రాజెక్ట్‌ను రంగారెడ్డి జిల్లాలోని యాచారం మండలంలోని 10గ్రామాలు, నాగార్జున సాగర్ నియోజకవర్గంలోని ఒక మండలంలో అమలు చేయనున్నట్టు మంత్రి పొంగులేటి తెలిపారు. అక్కడి లోపాలన్నింటినీ సర్వే చేసి, అనంతరం పరిష్కరిస్తామని, 10-15రోజుల్లో ఈ రెండు మండలాల రిపోర్టులు వస్తాయన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వచ్చిన ధరఖాస్తుల్లో ఏమైనా తిరస్కరించాల్సి వస్తే అందుకు గల కారణాలను దరఖాస్తుదారునికి వివరిస్తున్నామని స్పష్టంచేశారు. కాగా ఆనాడు రావణాసురుడు పది తలలతో అవతారం ఎత్తితే గత ప్రభుత్వం తెచ్చిన ధరణి మూడు తలలతో మొదలయి, ముప్పై మూడు తలలుగా అవతారం ఎత్తిందని ఆయన విమర్శించారు.

# నీట్ లీకేజీ పెద్ద ఎత్తున జరగలేదు

న్యూఢిల్లీ, ఆగస్టు 2: నీట్ లీకేజీ పెద్ద ఎత్తున జరగనందునే ఆ పరీక్షను రద్దు చేయాలంటూ ఆదేశాలు జారీచేయలేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈమేరకు జూలై 23న తాము ఇచ్చిన తీర్పునకు సంబంధించి కారణాలను సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం వివరించింది. "హజారీబాఘ్, పట్నాలో మినహా నీట్ పరీక్ష పవిత్రతను దెబ్బతీసేలా విస్తృతస్థాయిలో లీకేజీ జరగలేదు" అని తేల్చిచెప్పింది. పరీక్షల నిర్వహణలో లోపాలను సరిదిద్దుకోవాలని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీకి (ఎన్‌టీఏ) సూచించింది. అలాగే.. ఎన్‌టీఏ పనితీరును సమీక్షించేందుకు, పరీక్షల సంస్కరణలకు సంబంధించిన సిఫారసుల నిమిత్తం ఇస్రో మాజీ చీఫ్ కె.రాధాకృష్ణన్ నేతృత్వంలో ఏర్పాటైన ప్యానెల్ పరిశీలించాల్సిన అంశాల పరిధిని పెంచుతూ కొన్ని సూచనలు చేసింది. పరీక్షాకేంద్రాల కేటాయింపు ప్రక్రియపై సమీక్ష, అభ్యర్థుల గుర్తింపుపత్రాల తనిఖీ, పరీక్షాకేంద్రాల్లో సీసీటీవీల పర్యవేక్షణ తదితర 8 అంశాలకు సంబంధించి సమగ్ర సమీక్ష జరిపి.. పరీక్షల వ్యవస్థలో లోపాలను సరిదిద్దే చర్యలను సూచిస్తూ సెప్టెంబరు 30నాటికి నివేదికను సమర్పించాలని కమిటీని ఆదేశించింది. ఆ నివేదిక అమలుపై కేంద్ర విద్యాశాఖ అక్టోబరు 15 నాటికి నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేసింది. నీట్-యూజీ లీకేజీ విస్తృత స్థాయిలో జరగలేదు కాబట్టే ఆ పరీక్ష రద్దుకు ఆదేశించలేదన్న సుప్రీం వ్యాఖ్య.. ఈ విషయంలో ప్రభుత్వ వైఖరి సరైనదేనని నిరూపించే విధంగా ఉందని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ట్వీట్ చేశారు. నీట్ లీకేజీ పెద్ద ఎత్తున జరిగిందంటూ కొన్నాళ్లుగా విస్తృతస్థాయిలో జరుగుతున్న దుష్ప్రచారాన్ని సుప్రీం తీర్పు నిర్ద్వంద్వంగా కొట్టిపారేసిందని ఆయన పేర్కొన్నారు. ఎలాంటి అవకతవకలకూ ఆస్కారం లేని విధంగా.. పారదర్శకంగా.. ఒక్క తప్పు కూడా జరగకుండా పరీక్షలు నిర్వహించే విధానానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. మరోవైపు.. నీట్ వ్యవస్థ రద్దు కోరుతూ డీఎంకే ఎంపీ ఎం.మొహమ్మద్ అబ్దుల్లా.. శుక్రవారం మధ్యాహ్నం రాజ్యసభలో ప్రైవేటు మెంబర్ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. విద్యను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి జాబితా నుంచి తొలగించి.. రాష్ట్రాల జాబితాలో చేర్చేలా చట్టం తేవాలని అందులో కోరారు. వైద్యవిద్యలో ప్రవేశాలను రాష్ట్రప్రభుత్వాల నిబంధనలకు అనుగుణంగా నిర్వహించుకునేలా పాతపద్ధతికి మళ్లీ అవకాశం కల్పించాలని పేర్కొన్నారు. అయితే.. పార్లమెంటరీ విధానాలకు, సుప్రీంకోర్టు తీర్పు స్ఫూర్తికి వ్యతిరేకంగా ఉన్న ఆ తీర్మానాన్ని ఉపసంహరించుకోవాలని కేంద్ర మంత్రి జయంత్ చౌదరి విజ్ఞప్తి చేశారు. ఈ తీర్మానంపై చర్చ సందర్భంగా మాట్లాడిన కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా.. నీట్ ప్రవేశపెట్టడానికి ముందు వైద్య విద్య బహిరంగ వ్యాపారంలా ఉండేదని, పీజీ సీట్లను రూ.8 కోట్ల నుంచి రూ.13 కోట్లకు అమ్ముకునేవారని పేర్కొన్నారు.



### ఎన్నికల బాండ్లపై సిట్ విచారణకు నో

ఎన్నికల బాండ్ల పథకంపై కోర్టు పర్యవేక్షణలో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేసి విచారణ జరపాలంటూ దాఖలైన పలు పిటిషన్లను శుక్రవారం సుప్రీంకోర్టు కొట్టేసింది. ఎన్నికల బాండ్ల పథకం వెనక కార్పొరేట్ కంపెనీలకు-రాజకీయ పార్టీలకు మధ్య క్విడ్ ప్రోకో నడుస్తోందని.. దీనిపై విస్తృత దర్యాప్తునకు ఆదేశించాలంటూ పలు ఎన్జీవో సంస్థలు వేసిన పిల్‌పై కోర్టు శుక్రవారం విచారించింది. సాధారణ చట్టం మేరకు చర్యలు తీసుకునే మార్గాలున్నప్పటికీ.. దీనిపై మాజీ న్యాయమూర్తితో విచారణకు ఆదేశించడం అనుచితమే అవుతుందని వ్యాఖ్యానించింది. ఎన్నికల బాండ్ల పథకాన్ని సుప్రీంకోర్టు ఫిబ్రవరిలోనే రద్దు చేసిన సంగతి తెలిసిందే.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

# కరీంనగర్ జిల్లా ఆస్పత్రి ఎదుట కార్మికుల సమ్మె.

### తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్..టియుసిసి




ఆగస్టు 1, 2024 జనసముద్రం న్యూస్ ప్రతినిధి, కరీంనగర్‌కరీంనగర్ ప్రభుత్వాస్పటల్ కార్మికుల సమ్మెను టియుసిసి జాతీయ కమిటీ సభ్యులు, ప్రభుత్వ హాస్పిటల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు బండారి శేఖర్ సమ్మెను ప్రారంభించారు. అనంతరం బండారి శేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యాధికారులు కాంట్రాక్ట్ అధికారుల నిర్లక్ష్యం వల్లనే కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేస్తున్న శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ గార్డ్స్ 250 మంది సమ్మె చేయడం జరుగుతుందని ఆరోపించారు. గత రెండు నెలలుగా కార్మిక సమస్యలు పరిష్కరించాలని దఫలవారీగా ఆందోళనను ఫిర్యాదులు చేసిన పెడచెవిన పెట్టినారని విమర్శించారు. కార్మికులంటే అధికారులకు కాంట్రాక్టర్ లకు చిన్న చూపు అని ఆరోపించారు. తక్షణమే కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు 3 నెలల పెండింగ్ జీతాలు ఇవ్వాలని, ఈపిఎఫ్ డబ్బులు కార్మికుల ఖాతాలో జమ చేయాలనీ, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, కార్మికులందరికీ ఐడీ కార్డులు ఇవ్వాలని తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జీతాలు, ఇతర సమస్యల గురించి అడిగితే కరీంనగర్ ప్రభుత్వ హాస్పిటల్లో పనిచేస్తున్న కార్మికులను అక్కడి సూపర్వైజర్లు వేధింపులకు గురి చేస్తున్నారు. కార్మికులు ఉదయం 7 గంటలకు రావాల్సిన కార్మికులు 15 నుండి 20 నిమిషాలు లేటుగా వస్తే సాయంత్రం 3 నుండి 4 గంటల వరకు అదనంగా పనులు చేపించుకుంటున్నారు. కార్మికులు ఒక్కరోజు డ్యూటీకి రాకుంటే రెండు నుండి మూడు రోజులు రిజిస్టర్లో అప్సెంట్ వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ వైద్యాధికారులతో, ఏజిల్ సంస్థ యజమాన్యంతో పెండింగ్ జీతాల గురించి మాట్లాడితే రెండు రోజుల్లో వస్తాయి, వారం రోజుల్లో వస్తాయని అనేకసార్లు దాటావేశారని,జీతాలు మాత్రం రాలేదని అన్నారు. హైదరాబాద్ లోని వైద్య విధాన పరిషత్ సంచాలకులు(డి మ్ఈ)గారికి దరఖాస్తు ఇవ్వడం జరిగిందని , మూడు రోజుల్లో పెండింగ్ జీతాల సమస్య పరిష్కారం అవుద్ది అన్నారు. జులై -24 నుండి పోవాల్సిన సమ్మెను వారం రోజులు వాయిదా వేసుకున్నాము. అయినప్పటికీ కార్మికుల పెండింగ్ జీతాలు ఇతర సమస్యలు పరిష్కారం కాలేదని విమర్శించారు. కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి కార్మికుల జీతాల బడ్జెట్ వచ్చిన కార్మికులకు మాత్రం పెండింగ్ లో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు జీతాలు రాకపోవడంతో గత మూడు నెలలుగా ఇంటి కిరాయి కట్టలేదు, దీనితో ఇంటి యజమానులు ఇల్లు ఖాళీ చేయాలనీ వేదిస్తున్నారని అన్నారు. పిల్లల స్కూల్ ఫీజులు కట్టలేని దుస్థితి ఉన్నదని, చాలా మంది కార్మికుల పిల్లలకు బుక్స్, యూనిఫామ్, స్కూల్ బ్యాగ్లు కొనిచ్చే పరిస్థితి లేదని అన్నారు. డ్యూటీకి వద్దాము అంటే ఆటోకు, బండిలో పెట్రోల్ కు డబ్బులు లేని దుస్థితి ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల బాధలు వర్ణనాతితంగా ఉన్నాయని అన్నారు.వైద్య అధికారులను, కాంట్రాక్టర్ యజమాన్యాన్ని అనేక సార్లు కార్మికుల పీఎఫ్ డబ్బులు కార్మికుల ఖాతాలో సరిగా జామచేయడం లేదని చెప్పిన పట్టించుకోవడం లేదని అన్నారు. ఈఎస్ఐ సౌకర్యం ఇవ్వాలని కార్మికులందరికీ ఐడి కార్డులు ఇవ్వాలని తదితర సమస్యల గురించి వైద్య అధికారులు, ఏజిల్ సంస్థ యాజమానం దృష్టికి తీసుకువచ్చిన సమస్య పరిష్కారం కావడం లేదని అన్నారు. కార్మికుల పిఎఫ్, ఈఎస్ఐ పై సమగ్ర విచారణ చేసి కార్మికుల ఖాతాలో జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులకు జీతాలు ప్రతినెల 5 తేదీ లోపు వచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం అయ్యేవరకు నిరవధిక సమ్మెను కొనసాగిస్తామని తెలియజేస్తున్నామని చెప్పారు. కార్మికులు చేస్తున్న సమ్మెకు ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యుగేందర్ సంపూర్ణ మద్దతు తెలియజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ హస్పటల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు, కార్యదర్శులు పి. అరుణ్, టి. కళావతి, ఉపాధ్యక్షులు పి. శారదా, నాయకులు సరళ, రేఖ, సతీష్, సాయి, అరుణ్, దివ్య, జ్యోతి, అంజలి, లత 250 కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు.

# దళితబంధు ఆపి దళితులను దగా చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం

### జర్నలిస్టుల సమస్యను పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతా

### హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి




ఆగస్టు 2, 2024 జనసముద్రం న్యూస్ ప్రతినిధి కరీంనగర్ : హుజురాబాద్ నియోజకవర్గం లో రెండో విడత దళిత బంధు ఇంకా సుమారు 3,500 మందికి పైగా రావాల్సి ఉందని వెంటనే రెండో విడత దళిత బంధు విడుదల చేయాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం అసెంబ్లీలోని మీడియా పాయింట్ వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దళితుల ఆర్థిక అభివృద్ధికి అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలోనే ఎక్కడ లేని విధంగా దళిత బందు పైలెట్ ప్రాజెక్టుగా హుజురాబాద్ ను ఎంపిక చేసి సుమారు 18 వేల కుటుంబాలకు పైగా దళిత బంధు అందించారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే హుజురాబాద్ నియోజకవర్గంలోని అర్హులైన దళిత కుటుంబాలు అందరికీ 10 లక్షలు వారి అకౌంట్లో డిపాజిట్ చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత బ్యాంకర్లతో రెండో విడత ఇవ్వకుండా అకౌంట్లు ఎందుకు ఫ్రీజ్ చేయించారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో దళితులకు 12 లక్షలు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం బడ్జెట్లో కనీసం దళితుల ఊసు ఎందుకు ఎత్తలేదు చెప్పాలి. కనీసం హుజురాబాద్ నియోజకవర్గం లో రెండో విడత దళిత బంధు డబ్బులు వారి అకౌంట్లో ఉన్నప్పటికీ ఎందుకు ఇవ్వడం లేదో చెప్పాలని, వెంటనే వాటిని విడుదల చేయాలని అన్నారు. హుజురాబాద్ నడిబొడ్డున చిరు వ్యాపారులైన పండ్ల పండ్ల వ్యాపారుల 31 దుకాణాలు అర్ధరాత్రి దగ్ధమైనప్పటికీ ప్రభుత్వం ఇప్పటివరకు ఎందుకు స్పందించడం లేదని అన్నారు. చిరు వ్యాపారుల గోస చూడలేక ఎమ్మెల్యే జీతం నుంచి ఒక్కో షాపుకు తాత్కాలిక ఉపశమనం కింద పదివేల రూపాయలతో పాటు తాత్కాలిక షెడ్ల నిర్మాణానికి ఒక లక్ష ఇచ్చానని మొత్తం నాలుగు లక్షల పదివేల రూపాయలు అందించడం జరిగిందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చిరు వ్యాపారుల షెడ్లను పర్మినెంట్ చేస్తూ వారికి వెంటనే ఒక్కో షాపుకు లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. హుజురాబాద్ జర్నలిస్టుల 40 ఏళ్ల కలను నెరవేర్చాలని ఉద్దేశంతో వారికి కెసి క్యాంపులో కేటాయించిన 80 ప్లాట్లను ఎందుకు ఆపివేయాలని చూస్తున్నారో చెప్పాలని అన్నారు. మంత్రి సన్నిహితుడు తోటే జర్నలిస్టుల ఫ్లాట్లపై కేసు వేయించారని మంత్రి చొరవ తీసుకొని కేసును ఉపసంహరించుకునేల చేసి జర్నలిస్టులకు అండగా నిలవాలి అన్నారు. జర్నలిస్టుల విషయంలో ఏదైనా అన్యాయం జరుగుతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతానని హెచ్చరించారు. జర్నలిస్టుల కోసం కేటాయించిన స్థలాన్ని ఎలాంటి ఆంక్షలు విధించకుండా ఇల్లు కట్టుకునేందుకు ప్రభుత్వం సహాయ సహకారాలు అందించాలన్నారు. సీఎం అమెరికా పర్యటనకు వెళ్లి వచ్చేలోగా కుర్చీ అతనికి ఉంటుందో లేదో అని డౌట్ వస్తుందన్నారు. కాంగ్రెస్ మంత్రుల చిట్ చాట్ చూస్తూ ఉంటే అదే నిజమనిపిస్తుందని ఆయన అన్నారు.

# మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో తల్లి పాల వారోత్సవాలు



జనసముద్రం :ఆగస్టు 2 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ ) పెద్దపల్లి జిల్లాలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రం లో ఐ.సిడిఎస్ వారి అధ్వర్యం లో తల్లి పాల వారోత్సవవాలు,తల్లి పాల గొప్పతనం తెలిపే ఆవగాహన సదస్సు శుక్రవారం రోజు ఏర్పాటు చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో బాగంగా అంగన్ వాడి సూపర్ వైసర్ : ఉమా ,పోషణ అభియన్ కో ఆర్డినేటర్ : అనిల్ మాట్లాడుతూ.. తల్లి పాల వారోత్సవాల సందర్భంగ తల్లి పాల ప్రయోజనాలు గురించి మాట్లాడారు. అనంతరంఏ.డి.పి.ఎచ్ .ఓ: అన్న ప్రసన మాట్లాడుతూ .. తల్లి పాలు తమ బిడ్డలకి శ్రీ రామ రక్ష అని, ప్రసవించిన అర గంట లోపు ముర్రు పాలు పట్టించాలని, అవి లేత పసుపు రంగులో ఉంటాయని అవి పిల్లల రోగ నిరోధక శక్తిని పెంచుతుంది అని తెలిపారు,ఆరు నెలల వరకు తల్లి పాలే పట్టించాలని,ఆరు నెలల తరువత తల్లి పాలతో పాటు,అదనపు ఆహారం పెట్టాలని,తల్లి పాలు పట్టించే,విదానాన్ని కూడ చూపించి చెప్పారు,డబ్బా పాలు ఆరోగ్యానికి హాని కారమని,ఆరు నెలల వరకు నీరు,తేనే వంటి ఏ పానీయం పెట్టకుడదని వివరించారు,అలగే గర్బవతులు,మంచి పోషకాహారం తీసుకోవాలని, పప్పు ధాన్యలు,మాంస క్రుతులు ఎక్కువగా తీసుకోవాలని, అంగన్వాడి కేంద్రాలలో గర్బవతులకు న్యూట్రిషన్ ఇస్తారని, అందరు అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ .డి .పి .ఎచ్ .ఓ :అన్న ప్రసన పెద్దపల్లి సిడిపీఓ : కవిత సి ఎచ్ ఓ: దయామని , ఎస్ ఓ: సాలమ్మ, అంగన్వాడి సూపర్వైసర్లు: ఉమా, ప్రేమలత,పోషణ అబీయన్, కోఆర్డీనేటర్: అనిల్, డి ఎచ్ ఇ డబ్ల్యు: కోఆర్డీనేటర్ : అరుణ, సఖి కోఆర్డీనేటర్: స్వప్నా అంగన్వాడి టీచర్స్ , గర్బవతులు, బాలింతలు, మహిళలు, తదితరులు, పాల్గొన్నారు.





### సుగురు గ్రామంలో కొత్త చట్టాల పై అవగాహనా సదస్సు

జనసముద్రం న్యూస్ జూలై 03 పెబ్బేరు టౌన్ ఈ రోజు సుగురు గ్రామం లో కొత్త చట్టాల అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు పెబ్బేరు %ూ ాా% సబ్ ఇన్స్పెక్టర్ హరి ప్రసాద్ రెడ్డి గారు వచ్చి చాలా క్షుణ్ణంగా చట్టాలను వాటివల్ల పరిణామాలు ఎలా ఉంటాయి అన్న విషయాలు చాలా నిదానంగా వివరించారు అలాగే ఊరి లో %జ జ% కెమెరాలు అన్ని వీదులు కవర్ అయ్యేలా పెట్టుకువడం గ్రామస్థుల అందరి బాధ్యత అన్నారు దాని వల్ల ఊరు నిఘా పరిధిలో ఉంటుంది అని చెప్పారు అలాగే సైబర్ నేరగాళ్ల గురించి వాళ్ళు చేసే మోసల గురించి జాగ్రత్తగా ఉండాలని వివరించారు ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ సినియర్ నాయకులు ఎర్రవట్టి నరసింహ నాయుడుగారు దేశోల్లా వెంకటేష్,సితార, గోవిందు మన్యం, రామ్ లక్ష్మన్, షేణ్ముఖి నందీశ్వర్ శ్రీను రాజు కురుమన్న సహదేవుడు విష్ణు అయ్యలు పూలెందర్ గుణమోని స్వామి చాకలి జయన్న తదితరులు పాల్గొన్నారు



### ప్రజలు అనారోగ్యానికి

### గురికాకుండా పరిసరాలు పరిశుభ్రత పాటించాలి

యాదాద్రి భువనగిరి జన సముద్రం జిల్లా ప్రతినిధి:

భువనగిరిపట్టణ పురపాలక సంఘం పరిధిలో గల 7వ. వార్డు నందు మురికినీటి కుంటలలో ఆయిల్ బాల్స్ వేయడం ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో భాగంగా పాత గోళాల యందు సాంపి ఉండడం వల్ల ప్లాస్టిక్ డబ్బాలలో టైర్ల గ్లాసులల్ల ఉన్న అన్ని మురికినీటిని పడవేయడం జరిగింది. రోజు నీటిని ఆ రోజూ వాడుకోవాలి కలుషితమైన నీటిని వనడం వల్ల ప్రజలకు తీవ్ర అనారోగ్య పరిస్థితి ఏర్పడతాయని ఆ దోమలు మురికి నీరు గోలల దోమలు గుడ్లు పెట్టి లాలాగా ఏర్పాటు ఆ ప్రాంతంలో ఉన్న ప్రజలను కలవడం వల్ల మలేరియా డెంగ్యూ టైఫాయిడ్ వంటి విష జ్వరాలు వస్తాయి కాబట్టి ప్రజలందరూ జాగ్రత్తగా ఉండి ప్రభుత్వము డాక్టర్లు వైద్య బృందం ఇచ్చిన సలహాలను పాటించి ప్రజలు అనారోగ్యం పాలు రాకుండా తమని తామే రక్షించుకోవాలని చెప్పి మున్సిపల్ చైర్మన్ శ్రీ పోతంశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు . నీరును వాడుకొని జ్వరాలు దగ్గు. జలుబు రాకుండా చూసుకోవాలని ప్రజలకు తెలియచేసినారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీ పి రామాంజుల రెడ్డి గ వార్డు సభ్యులు వార్డు కౌన్సిలర్ దిడ్డికాడి భగత్ , అదికారులు, నాయకులు, మెప్మా మహిళలు ఇట్టి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



### గాంధీ ఆర్థిక సాయం అందజేత

జనసముద్రం ప్రతినిధి , దాసరి శ్రీనివాస్, ఆగస్టు 2, మంచిర్యాల జిల్లా తాండూరు మండలంలోని తాండూరు గ్రామపంచాయతీ బోయవాడకు చెందిన భూమయ్య అనే వ్యక్తి గత కొన్ని సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందాడు. శుక్రవారం రోజున మాజీ సర్పంచ్ సల్వాజీ ఉమారాణి, వారి కుమారుడు హైకోర్టు అడ్వకేట్ గాంధీ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఏ కష్టం వచ్చినా తమకు తెలియజేయాలని అండగా ఉంటామని పెన్షన్, రేషన్ కార్డు ఏమైనా ప్రభుత్వం నుండి వచ్చే సహాయం అందిస్తామన్నారు. ఈ సందర్భంగా భూమయ్య కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో తాండూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాస వెంకటస్వామి, లింగమూర్తి, రాజు, గట్టు మల్లు తదితరులు పాల్గొన్నారు.



### పశువులను విడిపించు

### కోకపోతే రెండు రోజులలో గోశాలకు తరలిస్తాం.

జన్నారం రిపోర్టర్ జన సముద్రం న్యూస్ ఆగస్టు 2 మంచిర్యాల జిల్లా జన్నారం పట్టణం లోని బంజరు దొడ్డికి తరలించిన పశువులను వాటి యజమానులు జరిమానా చెల్లించి రెండు రోజుల్లో తీసుకువెళ్లకపోతే వాటిని గోశాలకు తరలిస్తామని పొన్కల్ గ్రామపంచాయతీ ఈవో రాహుల్ స్పష్టం చేశారు.శుక్రవారం ఆయన మాట్లాడుతూ ప్రధాన రహదారిపై పశువుల సంచారంతో ప్రజలు ఇబ్బంది పడటంతో వాటిని గ్రామపంచాయతీ సమీపంలో ఉన్న బంజర్ దొడ్డికి తరలించామన్నారు యజమానులు ఒక్కొక్క పశువుకు వెయ్యి రూపాయల చొప్పున జరిమానా చెల్లించి తీసుకువెళ్లాలని ఆయన సూచించారు.

### దేశం గర్వించదగ్గ విషయం

### చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించే విజయం



జనసముద్రం వీపనగండ్ల న్యూస్ జులై 03 దళిత జాతి ముద్దుబిడ్డ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ కష్టం ఫలించిన చరిత్ర పుటలలో నిలిచే విజయం సుప్రీంకోర్టు సంచలన తీర్పు మందకృష్ణ అన్న పోరాట పటిమకు నిదర్శనం.ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని గత దశాబ్దాలుగా మాదిగలు చేస్తున్న న్యాయపోరాటంపై సుప్రీం కోర్టు సంచలన తీర్పు వెల్లడించింది. ఎస్సీ రిజర్వేషన్ పై ఏబీసీడీ ఉపకులాలుగా చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందని ధర్మాసనం కీలక తీర్పు వెల్లడించింది. సుప్రీం కోర్టు తీర్పుపై ఇంతకాలం వర్గీకరణ కోసం పోరాటం చేస్తున్న ఎమ్మార్పీస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ హర్షం వ్యక్తం చేశారు. వీపనగడ్ల మండల సీనియర్ నాయకుడు శీలం విష్ణు మాట్లాడుతూ మాదిగలరా ఇప్పటికైనా మేల్కొనండి మాన్యశ్రీ మందకృష్ణ నాయకత్వన పని చేయండి, దళిత జాతిలో వెలుగు నింపే ఎస్సీ వర్గీకరణను తీసుకువచ్చిన మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ కు అభినందనలు తెలిపారు.



# మాదిగల చిరకాల కోరిక వర్గీకరణ

### వర్గీకరణకు ఎప్పుడు కాంగ్రెస్ అనుకూలమే అనేక సందర్భాల్లో తీర్మానాలు

### కాంగ్రెస్ పార్టీ చొరవతో ఎస్సీ వర్గీకరణ

ఎల్కతుర్తి: ఆగస్టు 2 జనసముద్రం న్యూస్ హనుమకొండ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి పాలాభిషేకం చేసి ఎల్కతుర్తి మండలం కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సి ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణకు దేశ అత్యున్నత న్యాయస్థానం 'సుప్రీం'కోర్టు గ్రీన్ సిగ్నల్ఇవ్వడం శుభపరిణామం అని విద్యాసంస్థల్లోప్రవేశాలు, ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎస్సీ,ఎస్టీలకు కేటాయించిన రిజర్వేషన్లను ఉపవర్గీకరణ చేసే అధికారం ఆయా రాష్ట్రప్రభుత్వా లకు ఉంటుందని సుప్రీంకోర్టుతీర్పును వెలువరించింది. 6.1 మెజారిటీతోసీజేఐ జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం ఈ తీర్పును వెల్లడించింది గురువారం వర్గీకరణపైసుదీర్ఘ విచారణ జరిపిన ఏడుగురు సభ్యుల ధర్మాసనం ఎస్సీ, ఎస్టీ వర్గీకరణసమర్థనీయమని స్పష్టం చేశారు ఈవర్గీకరణను మెజారిటీ సభ్యులుసమర్థించగా జస్టిస్ బేలా త్రివేది మా త్రంవ్యతిరేకించారు. ఎస్సీలు చాలా వెనుకబడిన వర్గాల లీగా ఉన్నారని, విద్య, ఉద్యోగాల్లోరి జర్వేషన్ల వర్గీ కరణ అవసరం ఉందని,వర్గీకరణచేసే వెసులుబాటు రాష్ట్రాల కుఉండాలని సుప్రీం స్పష్టం చేసింది. ఈమేరకు 2004లో ఐదుగురు సభ్యులుఇచ్చిన తీర్పును తాజా తీర్పు తర్వాతధర్మాసనం పక్కనబెట్టింది. ఈ తీర్పునుఅనుసరించి తదుపరి మార్గదర్శకాలను అనుసరించా లని ప్రభుత్వాలకు న్యాయస్థానం సూచించింది ఎన్నో త్యాగాల పునాదుల మీద ఎంతోమంది మాదిగలు వర్గీకరణ కోసం వారు ప్రాణాలు పోగొట్టుకున్నారని వారిని దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ ప్రభుత్వం వర్గీకరణకు అనుకూలమని తీర్మానాలు చేపట్టి సుప్రీంకోర్టులో కూడా వర్గీకరణ చేపట్టాలని కూడా పిట్టీషన్ దాఖలు చేశారని కాంగ్రెస్ పార్టీ చొరవతోనే సుప్రీంకోర్టు ఏడుగురు సభ్యులతో కూడిన ధర్మాసనాన్ని ఏర్పాటు చేసి అంతిమంగా వర్గీకరణ న్యాయబద్ధమైన డిమాండ్ అని సిగ్నల్ ఇచ్చిందని ఈ సందర్భంగా తెలిపారు



## వరద నీరుతో రోడ్డు జలమయం

మంచీరియల్ ప్రతినిధి జూలై2 (జన సముద్రం)మంచేరియాల్ జిల్లా జన్నారం మండలం నుండి కవ్వల్ వెళ్లే రోడ్ గుండా వర్షపు నీరు వచ్చి చేరడంతో మొత్తం జలమయంగ మారింది దీనితో చెరువును తలపిస్తున్నట్లు ఉన్నది ఆ మార్గం లో ప్రయాణించేందుకు వాహన దారులు ప్రజలు ఇబ్బంది పడుతున్నాం అని వాపోతున్నారు గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు జన్నారం పట్టణం నుండి కవ్వాల్ వెళ్లే చాలా చోట్ల వరద నీరు నిలుస్తుంది ఆ రోడ్డు పై గుంతలు ఏర్పడడం తో వరద నీరు నిలిచి ప్రయాణికులకు ఇబ్బందిగా మారింది అని అన్నారు వెంటనే గుంతలు పుడ్చి మరమ్మతులు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు అధికారులు వెంటనే స్పందించి రోడ్డు బాగుచేయించలని ప్రయాణికులు కోరుతున్నారు



## మతిస్థిమితం లేని మహిళ పట్టాలు దగ్గర తారసలాడుతుండగా గమనించిన టౌన్ ఎస్ఐ సంధ్య

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర ఆగస్ట్ 02,

వెంటనే స్పందించి ఆ మహిళను వారి కుమారుడికి అప్పగించిన టౌన్ ఎస్ఎస్ సంధ్య మధిర టౌన్ ఎస్ఐ సంధ్య పెట్రోలింగ్లో భాగంగా మధిర రైల్వే స్టేషన్ రైలు పట్టాలు దగ్గర 80 సంవత్సరాల మహిళ మతిస్థిమితం లేక రైలు పట్టాలు దగ్గర తారసులాడుచుండగా గమనించి ఆర్కే ఫౌండేషన్ రామకృష్ణకు ఫోన్ చేసి పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చినారు. తదుపరి ఆమె దగ్గర వివరాలు సేకరించి బోనకల్లు మండలం రావినూతల గ్రామం తాళ్లూరి తిరుపతమ్మ భర్త లేటు లచ్చయ్య వయసు 80 సంవత్సరాలు పూర్తి వివరాలు సేకరించి వారి కుమారుడైన తాళ్లూరి రామారావు ను పిలిపించి వారికి వారి అమ్మగారిని అప్పగించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆర్కే ఫౌండేషన్ రామకృష్ణ మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## తాళ్లగూడెంలో పారిశుద్ధ్య పనులు వేగవంతం

### ప్రత్యేక కృషి చేస్తున్న పింజరమడుగు ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య

కామేపల్లి జనసముద్రం ఆగస్టు 2: మండల పరిధిలోని తాళ్లగూడెం గ్రామంలో పారిశుద్ధ్య పనులు వేగవంతం అవుతున్నాయి. గ్రామపంచాయతీ సర్పంచ్ ల పదవీకాలం పూర్తి కావడంతో గ్రామంలో పారిశుద్ధ పనులు పింజరమడుగు ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య ప్రత్యేక కృషితో గ్రామంలో పారిశుద్ధ్య పనులను చేపడుతున్నారు. దీంతోపాటు ప్రజా సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నారు. ప్రజలు తమ సమస్యలను తన దృష్టికి తీసుకు వెళ్లగానే వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరిస్తున్నారు. గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనులు చేసి ప్రజలను మన్నలు సాధించడమే తన లక్ష్యమని ఎంపిటిసి లక్ష్మయ్య విలేకరులకు తెలిపారు.



## రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వన మహోత్సవంలో ప్రతి ఇంటికి మొక్కలు నాటాలి

జన సముద్రం యాదాద్రి జిల్లా ప్రతినిధి:భువనగిరి పట్టణ పురపాలక సంఘం పరిధిలో గల 7వ. వార్డు హనుమాన్ వాడ నందు శుక్రవారం వన మహోత్సవంలో భాగంగా చైర్పర్సన్ శ్రీ పోతంశెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యములోమొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, రాష్ట్ర ప్రభుత్వం వారు ప్రవేశపెట్టిన వనమహోత్సవ కార్యక్రమాన్ని ప్రజలు అందరూ కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని స్వచ్ఛందంగా మొక్కలు నాటు కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యి తమ తమ ఇండ్ల వద్ద మొక్కలు నాటీ సంరక్షణ బాధ్యతలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీ పి. రామాంజుల రెడ్డి వార్డు సభ్యులు శ్రీ దిడ్డి కాడి భగత్ , మెప్మా మహిళలు ఇట్టి కార్యక్రమంలో కూర వెంకటేష్ పిట్టల బాలరాజ్ సోమయ్య నరాల శీను నరాల రమేష్ యాట కుమార్, పాల్గొనడం జరిగింది.

# అసెంబ్లీ ముట్టడికి వెళ్లిన సర్పంచులు అరెస్ట్

### సంఘీభావం తెలిపిన జెఎస్ఆర్ అప్పుల పాలైన సర్పంచులు



ఎల్కాతుర్తి ఆగస్టు 2 జన సముద్రం న్యూస్బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జె ఎస్ ఆర్హైదరాబాద్:పెండింగ్ బిల్లులు చెల్లించాలని తెలంగాణ సర్పంచ్ ల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఛలో సెక్రటేరియట్ కార్యక్రమానికి పిలుపునిచ్చిన తాజా మాజీ సర్పంచ్ లను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు.అరెస్టు అయిన తాజీ మాజీ సర్పంచ్ లను తిరుమలగిరి లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి గారు పోలీస్ స్టేషన్ లో కలసి వారికి సంఘీభావం ప్రకటించారు.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయి దాదాపు 7 నెలలు కావస్తున్నా తాజా మాజీ సర్పంచ్ ల పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడం శోచనీయమని అన్నారు.అధికారంలోకి వస్తే సర్పంచ్ లను అదుకుంటామని చెప్పి నేడు కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వాపోయారు.గ్రామ అభివృద్ధి కోసం సర్పంచ్ లు తమ సొంత నిధులతో అభివృద్ధి పనులు చేసి అప్పుల పాలు అయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.గత ప్రభుత్వ హయంలో పలువురు సర్పంచులు అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న దాఖలాలున్నాయన్నారు.2019-2024 సంవత్సరానికి సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని,పెండింగ్ బిల్లులు చెల్లించిన తరువాతే పంచాయితీ ఎన్నికలు నిర్వహించాలని అన్నారు.వారికి తాము అండగా నిలుస్తామని,పెండింగ్ బిల్లులు చెల్లించని పక్షంలో రానున్న రోజుల్లో కార్యాచరణ రూపొందించి ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. అరెస్టయిన వారిలో ఎల్కతుర్తి మండలానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ లు అరేపల్లి రామారావు,పెంచిలపేట సామల సురేష్ రెడ్డి,చింతల పల్లి అనితా రాజుకోతులనడుమ రజిత దేవేందర్ రావు,సురారం సాంబమూర్తి తదితరులు ఉన్నారు.

# హెూలియ దాసర్లను ఏ బి సి డి వర్గీకరణలో ఎస్సీ ఏ లో చేర్చాలి

### -తెలంగాణ రాష్ట్ర హెూలీయ దాసరి సంక్షేమ సంఘం అధ్యక్షులు టంటం జహంగీర్



యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు.02,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్:-సీజేఐ జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం సుప్రీంకోర్టులో ఎస్సీ ఏ బి సి డి రిజర్వేషన్ వర్గీకరణ న్యాయబద్ధమైన విషయమని ఆమోదించబడింది.తెలంగాణ రాష్ట్రంలోని 59 ఎస్సీ కులాలలో హెూలియా దాసరి ఒక కులం.గతంలో మా జాతి వీధి బోగతాలు ఆడుకుంటూ ఊరూరా తిరుగుతూ జీవితం కొనసాగించే వాళ్ళం.కానీ నేటి సమాజంలో సినిమాలు రావడంతో పాటు మా జీవితాలలో ఆశలు అడియాశలు అయ్యాయి.ప్రస్తుత సమాజంలో మేము వివిధ రకాల చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాము.నేటి సమాజంలో విద్యా,వ్యాపార,రాజకీయ,ఉద్యోగ పరంగా వివిధ రకాల కారణంగా వెనుకబడి ఉన్నాము.కాబట్టి కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే హెూలియ దాసర్లకు ఏ బి సి డి వర్గీకరణలో ఎస్సీ ఏలో చేర్చాలని కోరుచున్నాము.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర హెూలియ దాసరి సంక్షేమ సంఘం అధ్యక్షులు టంటం జహంగిర్,రాష్ట్ర కోశాధికారి రేండ్ల శంకర్,కార్యవర్గ సభ్యులు టంటం రఘు,రేండ్ల సాంబమూర్తి,బొల్లు శ్రీనివాస్,ఉమ్మనమైన శ్రీనివాస్,టంటం పెద్ద వెంకటేష్,రేండ్ల శ్రీనివాస్,టంటం వెంకటేష్,టంటం మల్లేష్,బొల్లు రాజు,కొవ్వాకుల వెంకటేష్,రేండ్ల పెద్ద రాజు,టంటం మహేష్,కొవ్వకుల రాజు,టంటం రాజు మరియు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

# ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు చరిత్రాత్మకం,

### బొబ్బిళ్ళ పాటి బాబురావు

### కాంగ్రెస్ పార్టీ మధిర నియోజకవర్గ నాయకులు



జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర ఆగస్ట్ 02,మూడు దశాబ్దాలుగా ఎదురు చూస్తున్నటువంటి ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును రాజ్యాంగ ధర్మాసనానికి మనస్ఫూర్తిగా స్వాగతిస్తూ కృతజ్ఞతలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ మధిర నియోజకవర్గ నాయకులు బొబ్బిళ్ళపాటి బాబురావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2004లో ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి అప్పటి యూపీఏ ప్రభుత్వానికి నివేదించింది ఎస్సీ వర్గీకరణ కేసు సుప్రీంకోర్టులో పెండింగ్ ఉన్నందున అప్పటి యూపీఏ ప్రభుత్వం ఉషా మెహర కమిషన్ ఏర్పాటు చేయడం జరిగింది ఉషా మెహర కమిషన్ ఎస్సీ వర్గీకరణ సమర్ధించడంతోపాటు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తదుపరి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వ తరపున సీనియర్ న్యాయవాది తో సమర్థవంతమైన వాదనను వినిపించడంతో ఇప్పుడు సుప్రీంకోర్టు ఎస్సి వర్గీకరణ సమర్థించే విధంగా తీర్పురావటం మాదిగ వర్గానికి ఉపశమనంగా భావించక తప్పదు అన్నారు రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణను అమలు చేసేందుకు తక్షణమే చర్యలు చేపట్టే విధంగా బాధ్యత తీసుకున్న గౌరవ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారికి , గౌరవ ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క గారికి ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గారికి , ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాది గారికి సుప్రీం కోర్టు న్యాయమూర్తులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు న్యాయం, ధర్మం, కోసం చేసిన పోరాటం ఫలించిందని అన్నారు సుప్రీంకోర్టు తీర్పు అన్యాయానికి గురైన వర్గాల వైపే న్యాయస్థానం నిలబడిందని తెలిపారు భవిష్యత్తు తరాలకు ఈ తీర్పు ఆదర్శంగా, ఆత్మవిశ్వాసం అందిస్తుంది ఈ విజయంతో మాదిగ, ఉప కులాలు ముందడుగు వేస్తాయని అన్నారు ఇది ఒక కులం విజయమో, మరో కులం అపజయమో కాదు అంబేద్కర్ గారు సాధించిన రిజర్వేషన్ ఫలాలు అందరికీ పంచటమే ఈ తీర్పు ఉద్దేశ్యం అని పేర్కొన్నారు.

## సంస్థాగతంగా ప్రతి బూతులో బిజెపి బలపడాలి

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంగ్య నాయక్



వెల్దండ,ఆగస్టు,03(జనసముద్రం న్యూస్)ఈ రోజు బిజెపి కార్యాలయంలో వెల్దండ మండల కార్యవర్గ సమావేశం బిజెపి మండల అధ్యక్షులు కురుమిద్దె యాదగిరిఅధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాంగ్య నాయక్ హాజరై కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి బూతులో బిజెపి పార్టీ సంస్థాగతంగా బలపడినప్పుడే ఎన్నికలలో గెలవడం సాధ్యమన్నారు. ఆ దిశగా పనిచేయుటకు కార్యకర్తలు సైనికుల సిద్ధం కావాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పేదొకటి చేసేదొకటిలా ఉందని ఆయన ప్రవేశపెట్టిన ఆరుగ్యారటిలలో కొంతమంది లబ్ధిదారులకు మాత్రమే చేరుతున్నాయని అన్నారు. కల్వకుర్తికి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కల్వకుర్తి పట్టణానికి అభివృద్ధి పనులకు ఎలాంటి నిధులు కేటాయించకుండా, ఇక్కడ ప్రతిపాదించిన స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ ని రంగారెడ్డి జిల్లాకు తరలించడం సిగ్గుచేటు అన్నారు. కల్వకుర్తి ప్రాంతానికి మెడికల్ కాలేజీని ఏర్పాటు చేసి కల్వకుర్తి ప్రాంతావాసిగా రేవంత్ రెడ్డి చిరస్థాయిలో నిలిచేలా కల్వకుర్తి ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అసెంబ్లీ కన్వీనర్ యేన్నం శేఖర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి అందోజు శ్రీనివాస చారి సింగల్ విండో డైరెక్టర్ రాజేందర్ రెడ్డి బిజెపి జిల్లా , నాయకులు రామస్వామి జంగయ్య యాదవ్ మోహన్ రెడ్డిబాలస్వామి శశిధర్ రెడి దళిత మోర్చ అధ్యక్షులు వెంకటయ్య తదితర బూతు అధ్యక్షులు శక్తి కేంద్ర ఇన్చార్జిలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## కొల్పుల కమలాకర్ గారికి సత్కారం స్విట్లు, అల్పాహారం పంపిణి

యాదాద్రి భువనగిరి జన సముద్రం జిల్లా ప్రతినిధి:భువనగిరి పట్టణంలోస్థానిక జిల్లా కోర్ట్ బార్ అసోసియేషన్ నందు మాజీ మున్సిపల్ చేర్మెన్, న్యాయవాది కొల్పుల కమలాకర్ గారి జన్మదిన సందర్బంగా శాలువాలతో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానం చేసి,కేక్ కట్ చేసి,స్విట్లు అల్పాహారం పంపిణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఇ కార్యక్రమం లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బబ్బురి హరినాథ్, పబ్లిక్ ప్రసిక్యూటర్ వంచ దామోదర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు నక్కల మల్లేష్, గోద వెంకటేష్, పాశం శ్రీధర్,వైస్ చేర్మెన్ జయ జుకంటి రవీందర్,నిశాంగి విద్యాసాగర్, రజిని, హరిప్రియా, రాజశేఖర్, మహేందర్, యాదయ్య, ప్రమోద్ తదితరులు 50 మంది న్యాయవాదులు పాల్గొన్నారు.



## నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మధిర తాహసిల్దార్ రాంబాబు గారిని అభినందించిన దెందుకూరు సొసైటీ చైర్మన్ కోట వెంకటకృష్ణ గారు

జనసముద్రం న్యూస్ ప్రతినిధి ఆగస్ట్ 02,

మధిర తహసీల్దార్ గా నూతనంగా భాద్యతలు స్వీకరించిన రాంబాబు గారిని దెందుకూరు పీ ఏ సీ యస్ ఛైర్మన్, కోట వెంకటకృష్ణ సన్మానించి అభినందించారు వారితో పాటు మధిర నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు దెందుకూరు గ్రామశాఖ అధ్యక్షులు వూట్ల రాంబాబు మరియు గ్రామ కాంగ్రెస్ భాధ్యులు నన్నెబోయిన గంగరాజు మాటూరు రామారావు, లక్ష్మణ్ తదితరులున్నారు

## హుస్నాబాద్ ప్రజల చిరకాల స్వప్నం గౌరవెల్లి



ఎల్కతుర్తి ఆగస్టు 2 జన సముద్రం న్యూస్వైయస్ హయాంలో ప్రారంభం పొన్నం ప్రభాకర్ హయాంలో పూర్తి కానుందిహుస్నాబాద్ ప్రాంత ఎమ్మెల్యేగా గెలిచిన 8 నెలలకే నిధులు సాధించిన పొన్నం ప్రభాకర్హుస్నాబాద్ ప్రాంత ప్రజల యొక్క చిరకాల స్వప్నమైన గౌరవెల్లి ప్రాజెక్టును గత కాంగ్రెస్ ప్రభుత్వం వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజల చిరకాల స్వప్నంగా భావించే సాగునీరు తాగునీరు కొరకై ఆనాడు ప్రారంభించడం జరిగింది గత టిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల పాటు పూర్తి చేయకుండా ప్రాంత ప్రజల కోరికను తీర్చడంలో విఫలమైంది మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో గౌరవెల్లికి మంచి రోజులు వచ్చాయని కాంగ్రెస్ పార్టీ హుస్నాబాద్ ప్రాంతా ఎమ్మెల్యేగా గెలుపొందిన 8 నెలల లోపే ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రాంత ప్రజల అభ్యున్నతికై ఎలక్షన్ సమయంలో గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేస్తానని హామీ ఇచ్చిన మేరకు పొన్నం ప్రభాకర్ అసెంబ్లీలో కొట్లాడి గౌరవెల్లి పూర్తి చేయడానికి అవసరమైన నిధులు 431 కోట్ల రిలీజ్ చేయడం హర్షించదగిన విషయమని కాంగ్రెస్ శ్రేణులు మండల వ్యాప్తంగా ఆనందంతో మండల కూడలిలో టపాసులు పేల్చి స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. మాది చేతల ప్రభుత్వమే కానీ ఉపన్యాసాలు ఇచ్చే ప్రభుత్వం కాదని ఈ ప్రాంత ప్రజలు పొన్నం ప్రభాకర్ ను గుండెల్లో పెట్టుకుంటారని యూత్ కాంగ్రెస్ ఎల్కతుర్తి మండల నాయకులు అంచనగిరి వెంకట్ పేర్కొన్నారు.

### దోమలు నివారణ "మన అందరి బాధ్యత "

### డ్రై డే ఫ్రై డే నీ అందరూ పాటించాలి సీ హెచ్ ఓ, వీ వెంకటేశ్వర్లు



జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర ఆగస్ట్ 02,ఈ రోజు మండలం పరిధి లో పీహెచ్ సి దెందుకు రు వైద్యు లు డా పృథ్వీ రాజ్ నాయక్ ఆధ్వర్యంలో లో పారా మెడికల్ సిబ్బంది పలుప్రాంతం ల్లో పరిసరాల పారిశు ధ్య%శీ% గురించి డ్రై డే ఫ్రై డే కార్యక్రమం ఇంటింటికి తిరుగుతూ ప్రజలు ను చైతన్య పరుస్తూ న్నారు ఈ సందర్భంగా పీహెచ్ సి కమ్యూనిటీ హెల్త్ ఆఫిసర్వీ వెంకటేశ్వర్లు దెందుకు రు %ం౩% కాలనీ అంగన్వాడీ ఎర్యా లో డ్రై డే కార్యక్రమం ను పరిశీలించి ప్రజలు కూఆరోగ్య సిబ్బంది కీ పలు చూసిన లు ఇచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ దోమలు పుట్ట కుండా దోమలు కుట్ట కుండా ప్రతి వక్క రు ఇంటి పరిసరాల శుభ్రము గా ఉంచుకో వాలి అని రాత్రి పూట కిటికీ లు డోర్ లు 6గంటలకు వేసిమూసి వేసి ఉంచాలి అని దోమ తెరలు గాలి పంకాలు జెట్ కాయిలు వాడాలి అని జ్వరం వచ్చిన వెంట నే ప్రభుత్వం హాస్పిటల్ కు రావాలి అని చూసించి నారుఅనంతరం అంగన్వాడీ సెంటర్ లోనిర్వహించిన తల్లి పాల వారోత్సవా లు కార్యక్రమం లో పాల్గొనీ తల్లులు కు తల్లి పాలు ప్రాముఖ్యత గురించి తెలిపిన రు ఈ కార్యక్రమం ఆరోగ్య పర్యవేక్షకుడు లంకా కొండయ్య ఏ ఎన్ ఎం బి అరుణ అంగన్వాడీ కృపమ్మ అంగన్వాడీ సావిత్రి ఆశ కార్యకర్తదేవా మని ఐకేపీ జిపి సిబ్బంది హెచ్ యస్ సుబ్బలక్ష్మి మధిర టౌన్ లో పాల్గొన్నారు



### జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్-10వ విడతలో 22 మంది

### బాలకార్మికులకు విముక్తి : జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ గారు.

కొత్తగూడెం న్యూస్ రిపోర్టర్ బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడంలో భాగంగా కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్- విడుతలో జిల్లా వ్యాప్తంగా 22 మంది బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చడానికి జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాన్ని అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఈ రోజు ఒక ప్రకటనను విడుదల చేశారు.ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం కోసం జిల్లాలో 05 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు.ఇందులో భాగంగా జులై 1 నుండి 31 వరకు నెల రోజుల పాటు ఆపరేషన్ ముస్కాన్-10 కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరిగింది.ఇందులో 22 మంది బాలకార్మికులను గుర్తించదమైనదని తెలిపారు.ఇందులో 20 మంది మగ పిల్లలు మరియు ఇద్దరు బాలికలు ఉన్నారని తెలిపారు.వీరిలో 20 మందిని వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందని,ఇద్దరిని బాలుర సంరక్షణా కేంద్రానికి తరలించడమైనదని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా చిన్న పిల్లలను పనిలో పెట్టుకున్న 20 మంది వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైన ఉన్నదని,బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు.అలాగే ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి పోలీసు వారికి సమాచారం అందించాలని తెలిపారు.ఆపరేషన్ ముస్కాన్-%శ% లో భాగంగా బాల కార్మికులను వారి తల్లిదండ్రులకు అప్పగించిన ప్రత్యేక బృందాల సభ్యులను ఈ సందర్భంగా ఎస్పీ గారు అభినందించారు.



### వివిధ గ్రామాల అధికారులు పచ్చదనం

### పరిశుభ్రత పై దృష్టి పెట్టాలి . డిఆర్డిఏ పిడి కిషన్

జన్నారం రిపోర్టర్ జన సముద్రం న్యూస్ ఆగస్టు 2మంచిర్యాల జిల్లా ఖానాపూర్ నియోజకవర్గం జన్నారం మండలంలోని వివిధ గ్రామాల్లోని అధికారులు పచ్చదనం పరిశుభ్రతపై దృష్టి పెట్టాలని మండల ప్రత్యేక అధికారి డి ఆర్ డి ఏ పి డి కిషన్ సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం మధ్యాహ్నం జన్నారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులు సిబ్బందితో సమావేశం నిర్వహించారు.వివిధ గ్రామాలలో ఉన్న రహదారులకు ఇరువైపుల పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శశికళ ఉన్నారు.

## ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తూ రేవంత్ రెడ్డి పాలాభిషేకం



జనసముద్రం జిల్లా ప్రతినిధిబీ-30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం తర్వాత ఎస్సీ రిజర్వేషన్లను ఏబిసిడిలుగా వర్గీకరించే అధికారం రాష్ట్రాలకు ఉందని నిన్న భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ తీర్పు వచ్చిన వెంటనే తెలంగాణ అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అన్ని రాష్ట్రాల కన్నా ముందే వర్గీకరణలను అమలు చేస్తామని ప్రకటించడాన్ని ఆశిస్తూ ఈరోజు యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సి విభాగం అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద రేవంత్ రెడ్డి గారి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు ,మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, పీసీసీ సభ్యులు తంగళ్లపల్లి రవికుమార్ లు మాట్లాడుతూ సామాజిక న్యాయం లో భాగంగా ఎస్సీ రిజర్వేషన్లను ఏబిసిడిలుగా వర్గీకరించే అధికారం రాష్ట్రాలకు ఉందని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ప్రతి ఒక్కరూ స్వాగతిస్తున్నారని ఆనాటి సోనియా గాంధీ గారి నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం మన్మోహన్ సింగ్ ప్రధానిగా దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి చొరవతో అప్పటి పార్లమెంట్ స్పీకర్ మీరా కుమార్ గారి సహకారంతో ఉష మెహర కమిషన్ ఏర్పాటు చేయడంతో దేశవ్యాప్తంగా కమిషన్ పర్యటించి క్షేత్ర స్థాయి నుంచి ఎస్సీ రిజర్వేషన్ల అమలు తీరును పరిశీలించి గణాంకాలు వివరాలు తీసుకొని విద్యా ఉద్యోగ రాజకీయ సామాజిక అన్ని రంగాలలో మాదిగలు మాదిగ ఉపకులాలు తీవ్రంగా నష్టపోతున్నాయని 70 శాతం జనాభా ఉండి కూడా 10 శాతం రిజర్వేషన్ మాత్రమే అనుభవిస్తున్నారని కమిషన్ ఇచ్చిన నివేదిక ఆధారంగానే సుప్రీంకోర్టు నిన్న చారిత్రాత్మకమైన తీర్పు వెలువరించిందని తీర్పు వెలువడిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అన్ని రాష్ట్రాల కన్నా ముందే ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తామని ప్రకటించడం అవసరమైతే ఆర్డినెన్స్ తీసుకువచ్చి ఇప్పటికే ఇచ్చిన నోటిఫికేషన్ రిజర్వేషన్లు అమలయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని నిండు సభలో చెప్పడాన్ని హర్షిస్తున్నామని ఈ అంశంలో తమ వంతు పాత్ర పోషించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ గారి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులకు బృందానికి న్యాయ విభాగానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూర వెంకటేష్, ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ నాగారం శంకర్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్ ,కౌన్సిలర్ ఈరపాక నర్సింహ, మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎర్ర శ్రీరాములు, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజు, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కొండపురం గణేష్, జిల్లా కార్యదర్శి దేవరకొండ మహేష్, పోలిశెట్టి అనిల్, పల్లెర్ల యాదగిరి, గ్యాస్ చిన్న, సాల్వేరు ఉపేందర్, మాదాసు గోవర్ధన్, బొల్లెపల్లి అశోక్, పాల్గొన్నారు.

## ఘనంగా మందకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం



వెల్దండ,ఆగస్టు,03(జన సముద్రం న్యూస్)వెల్దండ మండల కేంద్రంలో గ్రామ మాదిగ సంఘం ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయం నుండి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు అనంతరం స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం దళిత బాంధవులు తన జీవితాన్ని సర్వస్వాన్ని త్యాగం చేసి ఈరోజు వర్గీకరణను తారా స్థాయికి తీసుకుపోయిన మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది నిన్న దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఏడు సభ్యుల అభిప్రాయం ఏకాభిప్రాయంగా అణగారిన వర్గాల షెడ్యూల్ క్యాస్ట్ లో ఉప కులాలను వర్గీకరణ చేసుకోవచ్చని తీర్పు ఇవ్వడం ఆనంద సూచనీయం మాదిగ జాతికి ఇది గొప్ప అరుదైన వరం 30 సంవత్సరాలు సుదీర్ఘ పోరాటం జాతి గురించి జాతి బాగోగుల గురించి తన సర్వస్థాన్ని కోల్పోయి జీవితాన్ని మాదిగ జాతి వర్గీకరణ గురించి పణంగా పెట్టిన మందకృష్ణ మాదిగ కి మండల నాయకులు జేజేలు పలికి వారి చిత్రపటానికి పాలాభిషేకం చేసి వారి పట్ల వారి ప్రేమను చాటుకున్నారు వారి ఉద్యమ స్ఫూర్తిని తీసుకొని రాబోవు కాలంలో కూడా మరిన్ని జాతికి మంచి చేకూరే ఉద్యమాలు చేస్తామని తెలియజేశారు జాతి వర్గీకరణ గురించి కేసులు పెట్టిన వాళ్ళ జీవితాలు త్యాగం చేసి తినడానికి తిండి లేకున్నా గాని ఎన్నో ఉద్యమాలతో ఈరోజు విజయం సాధించామని అని అన్నారు ఎమ్మార్పీఎస్ మండల నాయకులు గుద్దేటి జనార్ధన్ పుల్లయ్య పుష్పగిరి పోలే అశోక్ కిష్టాలు ముదిగొండ రమేష్ ఎర్ర శీను కిరణ్ మంగళగిరి సత్యం దాసరి శివప్రసాద్,శ్రీను ,ఆనంద్, ప్రశాంత్, అశోక్,దాసరి అఖిల్, బైరాపూర్ జంగయ్య,గుండాల మాజీ సర్పంచ్ మైసయ్య, ఈదులపల్లి రాజు, జోగు రవికుమార్, వెంకటయ్య,టైలర్ నరసింహ,నవీన్,జగన్,రమేష్, వినోద్, చింటూ, సత్యం, భగవంతు తదితరులు పాల్గొన్నారు

## రైతుబీమా కోసం ఆగస్టు 3 లోగ చేసుకోవాలి



జనసముద్రం న్యూస్ జూలై 03 వీపనగండ్ల మండలం పుల్గర్ చర్ల గ్రామ మజ్జి ఉప్ప సర్పంచ్ బీజ్జ నరేష్ మాట్లాడుతూ రైతు మరణిస్తే వారికీ ఆర్థిక సహాయంగా అందించే రైతు భీమా ప్రతి యొక్క రైతుకు ఉండాలి, రైతు భీమకు అర్హత ఉన్న అందరు రైతులు అప్లై చేసుకోవాలి అన్ని చెప్పారు,తేది 28/06/2024 నాటికి పొలం రిజిస్ట్రేషన్ అయిన వారి డేటా ధరణి పోర్టల్ నుండి వ్యవసాయ శాఖకి అందింది, కావున మీ వయస్సు ఆధార్ కార్డు ప్రకారం 18 నుంచి 59 సంవత్సరాలు అనగా తేది 14/08/1965 నుండి 14/08/2006 సంవత్సరాల మధ్య ఉన్నట్లయితే ఈ 2024 సంవత్సరం ఆగస్టు నెల 3వ తేదీలోగా రైతు వేదికలో రైతు బీమాకి దరఖాస్తుచేసుకోవాలి, దరఖాస్తుకు కావాల్సిన పత్రాలు రైతు బీమా దరఖాస్తు ఫారం పట్టా పాసుపుస్తకం జిరాక్స్ఆధార్ కార్డు జిరాక్స్ నామిని ఆధార్ కార్డు జిరాక్స్ లతోపట్టాదారు స్వయంగా వచ్చి రైతు వేదిక లో వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి రైతు బీమా కొరకు దరఖాస్తు చేసుకోగలరు.రైతు బీమా లో తప్పుల సవరణకు ఈ నెల 3వ తేది వరకు అవకాశం కలదు.ఇది వరకే దరఖాస్తు చేసుకున్న రైతులు మరల దరఖాస్తు చేసుకోవలసిన అవసరం లేదు.

## కడెం ప్రాజెక్టు కు కొనసాగుతున్న వరద నీరు



మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 2 (జన సముద్రం)

నిర్మల్ జిల్లా లోని కడెం ప్రాజెక్ట్ కి ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు వరద ప్రవాహం భారీగా చేరుతుంది కడెం ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 700 అడుగులు ఉండగా ప్రస్తుతం ఈరోజు వరకు 697.025 అడుగుల వద్ద కొనసాగుతున్నట్లు ప్రాజెక్ట్ అధికారులు తెలిపారు, ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్ట్ ఇన్ఫ్లో గ 5501 క్యూ సెక్కుల నీరు వచ్చి చేరుతున్నట్లు ప్రాజెక్ట్ అధికారులు తెలిపారు.



### రుణమాఫీ అయిన రైతులు

### బ్యాంకులకు వెళ్లి రెన్యువల్ చేయించుకోవాలి. ఏ ఈ ఓ

జన్నారం మండల రిపోర్టర్ జన సముద్రం న్యూస్ ఆగస్టు 2 మంచిర్యాల జిల్లా జన్నారం మండల్ గ్రామ శివారులో పొలాల వద్ద ఆమె శుక్రవారం మధ్యాహ్నం రైతులను కలిశారు .ఈ సందర్భంగా జన్నారం మండలం ఏఈఓ శ్రీ సంధ్య మాట్లాడుతూ రైతు రుణమాఫీ అయిన రైతులు బ్యాంకులకు వెళ్లి రెన్యువల్ చేయించుకోవాలని కోరారు.అనంతరం క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులు వేసిన పంటల వివరాలను నమోదు చేశారు.ఈ కార్యక్రమం లో పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.



### నూతన బాధ్యతలు స్వీకరించిన పశువైద్యాధికారి డాక్టర్ శ్వేత

జన్నారం రిపోర్టర్ జన సముద్రం న్యూస్ ఆగస్టు 2 మంచిర్యాల జిల్లా ఖానాపూర్ నియోజకవర్గం జన్నారం మండల నూతన పశు వైద్యాధికారిగా డాక్టర్ శ్వేతా బాధ్యతలు స్వీకరించారు.ఈ మేరకు ఆమె శుక్రవారం జన్నారం పట్టణంలోని పశువైద్యశాల సిబ్బంది సమక్షంలో నూతన పశువైద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీలో భాగంగా ఆమె సిర్పూర్ కాగజ్ నగర్ నుండి జన్నారం మండలానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్వేత మాట్లాడుతూ జన్నారం మండలంలోని పాడి రైతులకు ప్రజలకు అందుబాటులో ఉంటూ ఉత్తమ సేవలు అందిస్తామన్నారు



### పలు కుటుంబాలను

### పరామర్శించిన సొసైటీ చైర్మన్ కోట వెంకట కృష్ణ గారు.

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర ఆగస్ట్ 02,

దెందుకూరు గ్రామ వాస్తవ్యులు మల్లెల తిరుపతయ్య గారు డాక్టర్ రామనాథం గారి హాస్పటల్లో అనారోగ్యం వల్ల చికిత్స పొందుతుండగా వారిని పరామర్శించారు మరియు పాముకాటుకు గురై మధిర గవర్నమెంట్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న లకావత్ కమిలీనీ కూడా కోట వెంకటకృష్ణ గారు పరామర్శించారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు గ్రామ శాఖ వూట్ల రాంబాబు సొసైటీ డైరెక్టర్ నన్నేబోయిన గంగరాజు భూక్యా శ్రీకాంత్ ముప్పసాని లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు



### యాదాద్రి జిల్లా కలెక్టరేట్లో ప్రజా పాలన సేవా కేంద్రం

యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు.02,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ సముదాయంలో ప్రజా పాలన సేవా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హనుమంతు ప్రారంభించారు.ఇప్పటికే మున్సిపాలిటీలతో పాటు,అన్ని మండల కేంద్రాలలో ప్రజా పాలన సేవా కేంద్రాలు అందుబాటులో ఉన్నాయన్నారు.వివిధ పనుల నిమిత్తం సమస్యలు విన్నవిస్తూ ఆర్జీలు సమర్పించేందుకు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వచ్చే ప్రజలకు ప్రజాపాలన సేవా కేంద్రం అందుబాటులో ఉండాలని దీనిని ఏర్పాటు చేశామన్నారు.

# దశాబ్దాల పోరాటానికి హృదయపూర్వక అభినందనలు, స్ఫూర్తి ప్రదాతకు ఘనమైన నివాళులు





అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 02 జన సముద్రం న్యూస్

అన్నమయ్య జిల్లా రైల్వే కోడూర్ నియోజకవర్గంమాదిగ సోదరుల సుదీర్ఘ పోరాటం ఎస్సీ వర్గీకరణ,మాదిగ సోదరుల న్యాయమైన డిమాండ్ మాదిగ ఉపకులాలు ఎ,బి,సి,డి, %బాజ% వర్గీకరణకు దశాబ్దాల నిరీక్షణకు సర్వోత్తమ న్యాయస్థానం స్పష్టమైన మార్గ నిర్దేశకాలు జారీ చేయడం సమాజంలో మార్పు కు సంకేతం,నిన్నటి రోజు సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తూ రాష్ట్రాలకు దిశా నిర్దేశం చేయడం శుభసూచకం అని ఈ సందర్భంగా భారతీయ జనతాపార్టీ రైల్వే కోడూరు మండల కార్యాలయంలో సమావేశం ఏర్పాటుచేసి మాదిగ సోదరులకు అభినందనలతో పాటు, అందుకు అనుగుణంగా సార్వత్రిక ఎన్నికల్లో మందక్రిష్ణ మాదిగ గారికి ఇచ్చిన మాట ప్రకారం మాన్యవర్ శ్రీ నరేంద్రమోడీ గారు మాట నిలబెట్టుకున్నందుకు హృదయపూర్వక ధన్యవాదాలు, అలాగే దేశ సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.తదనంతరం జాతీయ జెండా రూపకర్త ప్రాతఃస్మరణీయులు శ్రీ పింగళి వెంకయ్య గారి జయంతి సందర్భంగా ఆయనకు ఘనమైన నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండలాద్యక్షులు నాగినేని బాల సుబ్రహ్మణ్యం, జనరల్ సెక్రటరీ సాయం శ్రీధర్, మాజీ సైనికులు గోపాల్ ,శ్రీనివాస రాజు ,వి హెచ్ పి వెంకటరెడ్డి తోట లక్ష్మీ నారాయణ, రెడ్డి సాయి విజయ్ కుమార్ సీనియర్ నాయకులు, సుబ్బారావు,శంకర్ రాజు, చలపతి,సాయి ఆచారీ,శివ రాజు, రాము,రమణ, శివయ్య మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుడివాడలోని గ్రామాల అభివృద్ధికి రూ.23 కోట్ల NRGS నిధులు మంజూరు: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. ఆగస్టు.02.గ్రామాల్లో సిసి రోడ్లు, సిసి డ్రైనేజీల అభివృద్ధికి.... పక్క అంచనాలను రూపొందించాలంటూ అధికారులకు ఆదేశాలు...సమస్య తీవ్రత ఉన్న ప్రతి గ్రామంలో రోడ్లు.... డ్రైనేజీలు అభివృద్ధి చేస్తాం: ఎమ్మెల్యే రాముగుడివాడ నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి.... 23 కోట్ల ఎన్ ఆర్ జి ఎస్ నిధులు మంజూరైనట్లు గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తెలియచేశారు. నిధుల సద్వినియోగంపై ఆర్డబ్ల్యూఎస్ మరియు పంచాయతీరాజ్ అధికారులతో ఎమ్మెల్యే రాము శుక్రవారం ఏలూరు రోడ్డులోని తన కార్యాలయంలో సమావేశం అయ్యారు. ప్రాధాన్యత వారీగా గుడివాడ రూరల్, నందివాడ, గుడ్లవల్లేరు మండలాల పరిధిలోని గ్రామాల్లో సిసి రోడ్లు, మరియు సిసి డ్రైనేజీల అభివృద్ధికి పూర్తిస్థాయిలో అంచనాలు రూపొందించాలని, అధికారులకు ఎమ్మెల్యే రాము ఆదేశించారు. ముఖ్యంగా ముంపు కాలనీల్లో డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి చేయడానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే రాము అధికారులకు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ సమస్యల తీవ్రత ఉన్న గ్రామాల్లో ఎన్ ఆర్ జి ఎస్ నిధులు వినియోగిస్తామన్నారు. కొన్ని గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి అధిక నిధులు కావలసిన దృష్ట్యా..... త్వరలో వచ్చే 15వ ఆర్థిక సంఘం నిదులతో వాటిని పరిష్కరించేలా చర్యలు చేపడతామని ఎమ్మెల్యే రాము తెలియజేశారు.అసలు ఇప్పటివరకు డ్రైనేజీ వ్యవస్థలేని గ్రామాలు నియోజకవర్గంలో అనేకం ఉన్నాయని ఎమ్మెల్యే రాము అన్నారు. డ్రైనేజీలను నిర్మించే అవకాశం లేనిచోట కచ్చితంగా కచ్చా డ్రైన్ తవ్వాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని ఎమ్మెల్యే రాము తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్



యలవర్తి శ్రీనివాసరావు, ఆర్డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాస్, గుడివాడ రూరల్, నందివాడ మండల పార్టీ అధ్యక్షులు వాసే మురళి,దానేటి సన్యాసిరావు, ఉపాధి హామీ పథకం ఏ పీ ఓ దేవానంద రాజు, ఏ ఈ బి ఆర్ రాధాకృష్ణ, పంచాయతీరాజ్ ఏఈ సూరిబాబు, గుడివాడ నియోజకవర్గ పరిధిలోని ఆర్డబ్ల్యూఎస్ మరియు పంచాయతీరాజ్ ఏఈలు పాల్గొన్నారు.

# ఎండి యు వాహనాలు నిలిపివేత

## నెలలు తరబడి ఆ గ్రామాలలో ఇంటింటికి బియ్యం పంపిణీ చేరన వైనం

చిట్వేలి జనసముద్రం ఆగస్టు 2 చిట్వేలి అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం రాష్ట్రవ్యాప్తంగా బియ్యం పంపిణీ చాలా ప్రాంతాలలో పకడ్బందీగా జరుగుతున్నప్పటికీ చిట్వేలి రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజా పంపిణీ వ్యవస్థ లో కొన్ని గ్రామాలలో బియ్యం పంపిణీ ఇంటింటికి వాహనం ద్వారా ఇవ్వడం లేదు అనేకసార్లు సమస్యను అధికార దృష్టికి తెచ్చినప్పటికీ కూడా వారి స్పందన మాత్రం పూర్తిగా లేదు రాజు గుంట చెర్లోపల్లి చింతల చలికా అనుంపల్లి మైలపల్లి రాసపల్లి గొల్లపల్లి మాలేమారిపురం గరుగుపల్లి గ్రామాలలోని ప్రజలు బియ్యం తీసుకోవడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు ఆ సంబంధిత డీలర్ల ద్వారానే ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా గ్రామస్థాయిలో ఉన్న గోడం దగ్గరనే బియ్యం పంపిణీ చేస్తున్నారు అక్కడికి వెళ్లిన ప్రజలు గంటలు తరబడి ఎదురు చూడవలసిన పరిస్థితి వస్తుంది సమస్యను పరిష్కరించడంలో అధికారుల చొరవ చూపకపోతే మా సమస్యలు ఎలా తీరుతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు పేదవాడికి ఆకలి తీర్చడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చౌక ధరల దుకాణాల ద్వారా బియ్యం పంపిణీ చేస్తున్న మాట వాస్తవము రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమం అమలు జరుగుతున్నప్పటికీ మేము చేసిన తప్పేంటి ఎందు కు మాకు వాహనాల ద్వారా బియ్యం పంపిణీ చేయలేదని ఆ గ్రామాల ప్రజలు అధికారులను డిమాండ్ చేస్తున్నారు ఇప్పటికైనా జిల్లా స్థాయి ఉన్న అధికారులు చిట్వేలి మండల అధికారుల నిర్లక్ష్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించి తిరిగి ఇండియా వాహనాల ద్వారా మా గ్రామాలకు బియ్యం



పంపిణీ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు సంవత్సరాల తరబడి వాహనాలు అలాగే ఉండడం వలన వాహనాల కూడా పూర్తిగా పాడైపోతున్నాయని రాజు గుంట సచివాలయానికి సంబంధించిన ఎండి యు వాహనం ఎంపీడీవో కార్యాలయ సముదాయంలో ఉంది మాలే మార్ పురం పంచాయతీ సచివాలయానికి సంబంధించిన ఎండియు వాహనం ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణలో లేకపోవడంతో తీవ్రస్థాయిలో విమర్శలు వస్తున్నాయి తక్షణమే అధికారులు ఆ వాహనం మండలాధికారులు స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వ ఆస్తికి రక్షణకు భద్రత కల్పించాలని ప్రజలు అధికారులకు గుర్తు చేస్తుంటే అధికారుల పనితీరు ఏ స్థాయిలో ఉందో అర్థం అర్థం చేసుకోవచ్చు మాకు న్యాయం జరగకపోతే జిల్లాస్థాయిలో జరిగే స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్కు రాతపూర్వకంగా ఫిర్యాదు చేస్తామని ఆ గ్రామాల ప్రజలు తెలియజేస్తున్నారు

# గుడివాడ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము





జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. ఆగస్టు.02.

రోగులకు అందిస్తున్న వైద్య చికిత్సల వివరాలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యేప్రభుత్వ హాస్పిటల్లో సమస్యలు తలెత్తితే.... ప్రజా వేదికలో ఫిర్యాదు చేయాలంటూ రోగులు కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే రాము గుడివాడ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శుక్రవారం ఉదయం ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా హాస్పిటల్ ఓపి రిజిస్టర్ తనిఖీ చేసిన ఎమ్మెల్యే.... సక్రమంగా మందులు అందుతున్నాయా లేదా అంటూ రోగులను అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ హాస్పిటల్లో ఇటీవల గర్భిణీ స్త్రీ మృతి చెందడంతో.. .ఆ విషయమే వైద్యుల వివరణను ఎమ్మెల్యే రాము అడిగి తెలుసుకున్నారు. గైనకాలజిస్ట్ వార్డులో అందిస్తున్న వైద్య పరీక్షలను పరిశీలించి. పరీక్షలు చేయించుకునేందుకు హాస్పిటల్ కు వచ్చిన గర్భిణీ స్త్రీలతో మాట్లాడారు. చికిత్సలు అందించడంలో నిర్లక్ష్యం వహించిన, హాస్పటల్లో సమస్యలు తలెత్తిన ప్రజా వేదిక తన కార్యాలయం దృష్టికి తీసుకువస్తే తక్షణ చర్యలు తీసుకుంటామంటూ ఎమ్మెల్యే రాము భరోసా ఇచ్చారు. హాస్పటల్లో ఉన్న పూర్తిస్థాయి సమస్యలను లిఖితపూర్వకంగా రాసి తను దృష్టికి తీసుకువస్తే.... పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని సూపరిండెంటెంట్ ఇందిరా దేవితో ఎమ్మెల్యే రాము అన్నారు.గుడివాడ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలకు వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని...... ప్రజలకు పూర్తిస్థాయిలో వైద్య పరీక్షలు, చికిత్సలు అందించడమే లక్ష్యంగా అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము అన్నారు.ప్రభుత్వ ఏరియా హాస్పిటల్లో 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండడంతో పాటు.... వైద్య సేవలు అందేలా స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని.....హాస్పిటల్ అభివృద్ధిపైనే జిల్లా అధికారులతో శనివారం సమావేశం అవుతున్నట్లు ఎమ్మెల్యే రాము తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, ప్రభుత్వ ఏరియా హాస్పిటల్లోని వివిధ విభాగాలకు చెందిన వైద్యులు పాల్గొన్నారు.

# 30 సంవత్సరాల కల నెరవేరింది డాక్టర్ చౌడికి కృష్ణ



జన సముద్రం న్యూస్, 02 ఆగస్టు,అనంతపురం.ఎస్సీ రిజర్వేషన్లను ఏబిసిడిలుగా వర్గీకరించి ఎస్సీల్లోని అన్ని ఉపకులాలకు సమాన వాటా కల్పించాలని డిమాండ్ చేస్తూ గత 30 సంవత్సరాలుగా మాదిగలు పోరాటం చేశారని తెలిపారు. అయితే గతంలో 2000 నుండి 2004 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారి హయాంలో మాదిగ, ఉప కులాలకు జనాభా ప్రాతిపదికన విద్య, ఉద్యోగ రంగాలలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలయింది. అయితే మాల కులంలోని కొంతమంది స్వార్థపరులు ఆనాడు సుప్రీంకోర్టుకు వెళ్లడంతో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు లేదనే కారణాన్ని చూపుతూ 2004 నవంబర్ 5 న ఎస్సీ వర్గీకరణను కొట్టి వేయడం జరిగింది. అప్పటి నుండి 20 ఏళ్ల పోరాటాల ఫలితంగా సుప్రీంకోర్టు వర్గీకరణను సమర్థించింది. ఈ మేరకు ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చేసేందుకు వీలు కలిగింది. నిన్న నంద్యాల జిల్లా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు సుప్రీంకోర్టు తీర్పు పట్ల స్పందిస్తూ మాదిగలకు మాలలకు సమాన అవకాశాలని కల్పించి సామాజిక న్యాయం చేసేందుకు తెలుగుదేశం పార్టీ సిద్ధంగా ఉందని తెలిపారు. ఇటీవల మెగా డీఎస్సీ పేరుతో 16 వేల ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీ చేయడానికి నోటిఫికేషన్ ఇచ్చిన తరుణంలో, అదేవిధం గా కానిస్టేబుల్ ఉద్యోగాలను కూడా భర్తీ చేసేందుకు ప్రభుత్వం సిద్ధపడు తున్నటువంటి సందర్భంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను వెంటనే అమలు చేయడం ద్వారా మాదిగ, ఉప కులాలకు న్యాయం జరుగుతుందని అన్నారు.



# మాదిగల చిరకాల కోరిక నెరవేరింది పోరాటయోధుడు కృష్ణ మాదిగ

## సంయుక్తంగా సంబరాలు జరుపుకున్న తెదేపా, ఎమ్మార్పీఎస్ శ్రేణులు



జనసముద్రం ప్రతినిధి, పెద్దకడబూరు :మంద కృష్ణ మాదిగ 30 సంవత్సరాల ఉద్యమ ఫలితంగా ఎస్సీ ఉమ్మడి రిజర్వేషన్లలో,ఎబిసిడి వర్గీకరణ పై రాష్ట్రాలకు అధికారం కల్పిస్తూ గురువారం సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ చంద్ర చూడ్ నేతృత్వంలో ఏడుగురు సభ్యులు ధర్మాసనం 6.1 నిష్పత్తిలో తీర్పును వెలువరించడం పట్ల, మండల కేంద్రమైన పెద్దకడబూరు నందు ఎమ్మార్పీఎస్ తెలుగుదేశం పార్టీ నాయకుల సంయుక్తంగా సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తూ సంబరాలు జరుపుకున్నారు.ముందుగా ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుమ్మల లక్ష్మన్న ఏ జంపన్న యన్ , శాంతి రాజు,తెలుగుదేశం పార్టీ నాయకులు రమాకాంత్ రెడ్డి అనుచరులు,బొగ్గుల తిక్కన్న బొగ్గుల నరసన్న మంచోది పెసల బండ రామన్న ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీ నుంచి ర్యాలీగా వెళ్లి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, మండలం లో వర్గీకరణకు బాసటగా నిలిచిన తెలుగుదేశం రాష్ట్ర రైతు సంఘం అధికార ప్రతినిధి ఎన్ రమాకాంత్ రెడ్డి స్వగృహానికి వెళ్లి అభినందనలు తెలిపి కేక్ కట్ చేసి కృతజ్ఞతలు తెలియజేశారు,మాదిగల ఐక్యత వర్ధిల్లాలి మందకృష్ణ మాదిగ నాయకత్వం వర్ధిల్లాలి, అంబేద్కర్ ఆలోచన విధానం వర్ధిల్లాలి అంటూ నినదించారు ,ఎస్సీల మూడు శతాబ్దాల చిరకాలక కోరిక అయిన ఎస్సీ వర్గీకరణ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చొరవతోను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హామీతోను నేడు నెరవేరిందని ఎస్సీల చిరకాల వాంఛను నెరవేర్చిన ఎన్డీఏ గవర్నమెంట్ కు మాదిగల రుణపడి ఉంటారని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.ఇప్పటినుంచి మాదిగల వాటి ఉపకులాలకు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో సముచిత గౌరవంతో పాటు సముచిత స్థానం లభిస్తుందన్న ఆశాభవాన్ని వారి వ్యక్తం చేశారు 30 సంవత్సరాల పోరాటంలో ఎన్నో ఒడిదుడుకులు ఎన్నో అవమానాలు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్న వాటన్నిటిని లెక్కచేయకుండా వర్గీకరణ ధ్యేయంగా నిరంతరం జాతిని సమయాతం చేస్తూ ఉద్యమించిన మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఈ సందర్భంగా వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు, వర్గీకరణ వలన మాదిగల విజయం కాదని ,మాలల అపజయం కాదని ,డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు భారత రాజ్యాంగంలో పొందుపరిచిన 15% రిజర్వేశాన్ని యస్ సి, ఉప కులాల వారు సమానంగా పంచుకొని అనుభవించడమే వర్గీకరణ యొక్క ముఖ్య ఉద్దేశమని ఈ విషయాన్ని మాల సోదరులు గమనించాలని విజ్ఞప్తి చేశారు.గత నాలుగు నెలలు క్రితం జరిగిన అసెంబ్లీ పార్లమెంట్ ఎలక్షన్లో సైతం ఎస్సీ వర్గీకరణగా జనాభా దామాషా ప్రకారం ఎమ్మెల్యే ఎంపీ టికెట్లు సైతం మాల మాదిగలకు కేటాయించి, సామాజిక న్యాయానికి కట్టిబడి ఉన్న ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టినే నని 2000 సంవత్సరం నుండి 2004 సంవత్సరం వరకు చంద్రబాబు నాయుడు వర్గీకరణను అమలు చేస్తే మాదిగలు వాటి ఉపకులాలు సుమారుగా 20000 ఉద్యోగాలు లబ్ధి పొందాలని ఇది జీర్ణించుకోలేని సోదరులు కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకోవడం మాదిగలను వంచిచడమే అవుతుందని అయినప్పటికీ న్యాయమైన మా డిమాండ్ కోసం అలుపెరుగని పోరాటం కృష్ణ మాదిగ నాయకత్వంలో జరుగుతుండగా 2023 నవంబర్ 18న హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్ నందు జరిగిన మాదిగల ధర్మ యుద్ధ మహాసభలో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ స్వయాన సభలో పాల్గొని మాదిగల చేస్తున్న న్యాయమైన డిమాండ్ ను సహకరించి పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు 2024 ఫిబ్రవరి నెలలో ఎస్సీ వర్గీకరణ కేసును విచారణకు వస్తే ఆంధ్రప్రదేశ్ తరఫున అప్పటి ముఖ్యమంత్రి శ్రీ జగన్మోహన్ రెడ్డి ఒక్క లాయర్ ని కూడా నియమించలేదని అసలు ఎస్సీ వర్గీకరణకు మేము వ్యతిరేకమని సాంకేతాలు పంపడం జరిగింది అయితే నేటి ముఖ్యమంత్రి చొరవతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హామీతోను ఎస్సీ వర్గీకరణను రాష్ట్రాలకు చేసుకొనే అధికారం కల్పిస్తూ సుప్రీంకోర్టు తీర్పునివ్వడం చారిత్రాత్మక విజయమని వారు పేర్కొన్నారు కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం పార్టీ ఎస్ఎస్ఎల్ నాయకులు గుమ్మల ఆశన్న. మంచోది బజారప్ప. ఆదాము. బొగ్గుల ఇమ్మానియేల్ .రాజు .సుధాకర్. సందీప్. దేవ సహాయం .వందలాది సంఖ్యలో మాదిగ ముద్దుబిడ్డలు పాల్గొన్నారు.

# ఏపీఎండిసి పబ్లిక్ స్కూల్ ను,టెండర్ లేకుండా,అక్రమంగా కట్టబెట్టిన యాజమాన్యం

## మూడు సంవత్సరాలు గా విధులు నిర్వర్తిస్తున్న చిరు ఉద్యోగులను లాభాల కోసం తొలగిస్తున్న స్కూల్ కాంట్రాక్టర్ అని సిఐటియు జిల్లా నేతల మండిపాటు

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 2 జన సముద్రం న్యూస్అన్నమయ్య జిల్లా, ఓబుళవారి పల్లి మండలం,మంగంపేట గ్రామం పరిధిలో ఉండే ఏపీ ఎండిసీ, పబ్లిక్ స్కూల్ కాంట్రాక్టర్ని టెండర్ లేకుండా, నూతన ప్రభుత్వంలో ఏపీఎండీసీ యాజమాన్యం వారు,ఉషోదయ ఎడ్యుకేషన్ అకాడమీ వారికి కట్టబెట్టడం చాలా అన్యాయమని సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి ఏ రామాంజులు తీవ్రంగా ఆరోపించారు. పిలిచిన టెండర్లను ఎందుకు నిలుపుదల చేశారో సమాధానం చెప్పాలన్నారు. స్కూలు ప్రారంభంలో, 500 మంది విద్యార్థులతో ఆరవ తరగతి వరకు ప్రారంభించారన్నారు. ఆనాడు 24 మందిని, నాన్ టీచింగ్. హౌస్ కీపింగ్, స్కావెంజర్స్ ని నియమించారన్నారు. తర్వాత వెయ్యి మంది విద్యార్థులు దాటిన తర్వాత మరో 10 మందిని గత మేనేజ్మెంట్ నాలుగు సంవత్సరాల నుండి తీసుకొని పనిచేస్తున్నారన్నారు. నూతన మేనేజ్మెంట్ వచ్చిన తర్వాత, మధ్యలో వారిని ఉద్యోగం నుండి తొలగిస్తూ పనులకు రావద్దని, చెప్పడం అన్యాయం అన్నారు. విద్యార్థులు పెరగడం, పని భారం పెరిగిందన్నారు. పాత మేనేజ్మెంట్, పని



చేయించుకొని, 8000 జీతం ఇచ్చే వారిని, కొత్త మేనేజ్మెంట్, వచ్చిన తర్వాత కూడా ఎవరిని తొలగించమని చెప్పి, మధ్యలో ఇప్పుడు, ఎందుకు తొలగిస్తున్నారు సమాధానం చెప్పాలన్నారు. టెండర్ షెడ్యూల్లో, ఎంతమంది విద్యార్థులకు, ఎంత విస్తీర్ణానికి, స్వీపర్స్, స్కావెంజర్స్, హౌస్ కీపింగ్, అటెండర్స్, ఎంతమంది, అవసరమో, షెడ్యూల్లో ఉంటాయని, తెలిపారు. టెండర్ లేకుండా, ఎండి కొత్తవారికి కట్ట పెట్టడంతో, లాభాల కోసం, సిబ్బందిని తొలగిస్తున్నారని ఆరోపించారు. తొలగించిన వారిని తక్షణం విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆరో



తేదీలోగా విధులకు చేర్చుకోకుంటే, నిరసన దీక్షలకు, సమ్మెకు దిగుతామని, హెచ్చరించారు, స్కూల్ హెడ్ ప్రిన్సిపాల్, రేవతి, గారికి, ఏపీఎండిసి సిపిఓ గారికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ , సిఐటియు కార్యదర్శి నారదాసు సుబ్బరాయుడు పాల్గొన్నారు. బాధితులు లలితమ్మ రాణి, దేవి, మౌనిక, వరలక్ష్మి, శాంతమ్మ, ప్రసన్న, లక్ష్మీదేవి, చిట్టెమ్మ, గ్రీష్మ, తదితరులు పాల్గొన్నారు.

## గుడివాడ పట్టణంలోని శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో.... నూతన యాగ,యజ్ఞ శాలలు ప్రారంభం

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. ఆగస్టు.02. గుడివాడ పట్టణంలో ప్రసిద్ధి చెందిన శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థాన ప్రాంగణంలోని కాలక్షేప మండపం వద్ద గుడివాడ పట్టణ వైదిక స్మార్త పురోహితుల సంఘం ఆధ్వర్యంలో లక్ష 25 వేలతో నిర్మాణం పూర్తి చేసుకున్న యాగ, యజ్ఞశాల శుక్రవారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా నిర్వహించిన హెూమ,యజ్ఞ పూజల్లో దేవస్థాన ఈవో షణ్ముగ నటరాజన్, పలువురు పురోహితులు పాల్గొన్నారు. ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కాంక్షిస్తూ పురం యొక్క హితం కోరుతూ.... పురోహితులు చేసే కార్యక్రమాలకు దేవస్థానం తరుపున తాము అన్ని విధాలుగా సహాయం అందిస్తామని ఈ సందర్భంగా ఈవో షణ్ముగం అన్నారు.



ఈ కార్యక్రమంలో పురోహితుల సంఘ పెద్దలు భైరవభోట్ల విజయకుమార్, దేవుళ్లపల్లి శ్రీనివాస శాస్త్రి, దేవరకొండ శేషఫణి శర్మ, బొర్రా సుబ్రహ్మణ్యం పలువురు పురోహితులు పాల్గొన్నారు.

## మాదిగల చిరకాల కోరిక నెరవేరింది పోరాటయోధుడు కృష్ణ మాదిగ



జనసముద్రం న్యూస్, ఆగస్టు 02,
కొయ్యలగూడెం మండల రిపోర్టర్,
ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం కన్నాపురం గ్రామంలో ఈరోజు ఉదయం పాత పంచాయతీ ఆఫీస్ ముందు ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద మంద కృష్ణ మాదిగ 30 సంవత్సరాల ఉద్యమ ఫలితంగా ఎస్సీ ఉమ్మడి రిజర్వేషన్లలో,ఎబిసిడి వర్గీకరణ పై రాష్ట్రాలకు అధికారం కల్పిస్తూ గురువారం సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ చంద్ర చూడ్ నేతృత్వంలో ఏడుగురు సభ్యులు ధర్మాసనం 6.1 నిష్పత్తిలో తీర్పును వెలువరించడం పట్ల, కన్నాపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ , జనసేన పార్టీ నాయకులు సంయుక్తంగా సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తూ సంబరాలు జరుపుకున్నారు, పోలవరం నియోజవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు చాపల.చిన్నబాబు ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీ నుంచి ర్యాలీగా వెళ్లి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కేక్ కట్ చేసి, మాదిగల ఐక్యత వర్ధిల్లాలి మందకృష్ణ మాదిగ నాయకత్వం వర్ధిల్లాలి, అంబేద్కర్ ఆలోచన విధానం వర్ధిల్లాలి అంటూ నినదించారు ,ఎస్సీల మూడు శతాబ్దాల చిరకాలక కోరిక అయిన ఎస్సీ వర్గీకరణ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చొరవతోను , ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హామీతోను నేడు నెరవేరిందని ఎస్సీల చిరకాల వాంఛను నెరవేర్చిన ఎన్డీఏ గవర్నమెంట్ కు మాదిగ వాళ్ళు రుణపడి ఉంటారని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

ఇప్పటినుంచి మాదిగల వాటి ఉపకులాలకు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో సముచిత గౌరవంతో పాటు సముచిత స్థానం లభిస్తుందన్న ఆశాభవాన్ని వారి వ్యక్తం చేశారు 30 సంవత్సరాల పోరాటంలో ఎన్నో ఒడిదుడుకులు ఎన్నో అవమానాలు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్న వాటన్నిటిని లెక్కచేయకుండా వర్గీకరణ ధ్యేయంగా నిరంతరం జాతిని సమయాతం చేస్తూ ఉద్యమించిన మాన్యం శ్రీ మందకృష్ణ మాదిగ ఈ సందర్భంగా వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో కన్నాపురం గ్రామ ఎంపీటీసీలు , షేక్.బాజీ, కాగితాల.గణపతి ,
బొమ్మ.వెంకటరామ గంటలయ్య , భోగిశెట్టి.రాఘవ, తెలుగుదేశం–జనసేన–బిజెపి పార్టీల నాయకులు, శ్రేణులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## వరదలు విపత్తు క్రింద చట్టి గ్రామ ప్రజలకు యన్, డి, ఏ ప్రభుత్వం ఆర్థిక సహాయం

జనసముద్రం న్యూస్ 02 ఆగస్టు :
చట్టి గ్రామపంచాయతీలో వరదల కారణంగా వరదల విపత్తు కారణంగా ప్రతి ఇంటికి 3000/- రూపాయలు చొప్పున గ్రామ సర్పంచి మరియు ఎన్ డి ఏ ప్రభుత్వ నాయకుల సమక్షంలో ఇచ్చారు.

ఎన్ డి ఏ ప్రభుత్వం వరరదల క్రింద ప్రతి ఇంటికి 3000/- రూపాయలు చొప్పున అలాగే ప్రతి కుటుంబానికి 25 కేజీలు బియ్యము, మంచి నూనె, కందిపప్పు, బంగాళదుంపలు, అరటికాయలు, ఉల్లిపాయలు వరద బాధితులకి విపత్తు క్రింద ఎన్ డి ఏ ప్రభుత్వము ఎన్డీఏ నాయకులు ద్వారా అలాగే గ్రామ



సర్పంచ్ ఆధ్వర్యంలో ప్రజలకి ఇవ్వడం జరిగింది.

## తల్లిపాలు వారోత్సవాలు



జనసముద్రం న్యూస్ 02 ఆగస్టు :
(దొనకొండ ప్రతినిధి)
స్థానిక దొనకొండ మండలంలో ఐసి డి ఎస్ ప్రాజెక్ట్ అంగనవాడి స్కూల్ పిల్లల పేరెంట్స్ తో కలిసి తల్లిపాలు వారోత్సవాల్లో కార్యక్రమంలో భాగంగా డాక్టర్ కె సునీత మాట్లాడుతూ తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా పిల్లలు పౌష్టికంగా పెరగాలంటే తల్లి పాలు ముఖ్యంగా ఇవ్వాలని వారిలో జరుగుతున్న సహజ లోపాలను వారికి చూపిస్తూ తల్లిపాలు ఇవ్వడం వల్ల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తలు ఊహించాలని చిన్న పిల్లలు ఆరోగ్యంగా రోగనిరోధక శక్తి కలిగి ఉండాలంటే ముఖ్యమైన ఫీడింగ్ ఇవ్వాలంటూ 6 నెలల బేబీకి తల్లిపాలు అవసరమని అనంతరం అదనంగా ఫీడింగ్ ఇవ్వాల్సి వస్తుందంటూ పలు సూచనలు సలహాలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ అంగనవాడి స్కూల్ టీచర్స్ మరియు సిహెచ్ఓ విన్యాసమ్మ సూపర్వైజర్లు ఎన్ అలెగ్జాండర్ ప్రభావతి పిల్ల ల తల్లిదండ్రులు ఆశ వర్కర్లు వైద్య సిబ్బంది అంగన్వాడి స్కూల్ టీచర్ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## పోలవరం మండలం లో మొక్కజొన్న ధాన్యం అమ్మి మోసపోయిన కౌలు రైతులు

జనసముద్రం న్యూస్,ఆగస్టు 02,
కొయ్యలగూడెం మండల రిపోర్టర్,
ఏలూరు జిల్లా, పోలవరం నియోజకవర్గం, సుమారు మూడున్నర నెలల సమయంలో మొక్కజొన్న ధాన్యం దళారులకు అమ్మి మోసపోయిన కౌలు రైతులల, ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం లో దళారీ సంబంధిత గోదాం గిడ్డంగుల వద్ద గత నాలుగు రోజులు నుండి ధర్నా లో కూర్చున్నారు అని తెలిసిన వెంటనే పోలవరం ఎమ్మెల్యే చిర్రి.బాలరాజు , స్పందించారు, సంఘటన స్థలానికి చేరుకొని వారిని పరామర్శించి వరి సమస్య పై DSP గారితో మాట్లాడి కౌలు రైతులకు ఒక్క పైసా కూడా అన్యాయం జరగకూడదు, దళారీ ఎంతటివరైనా నేను లెక్క చెయ్యను రైతులకు న్యాయం జరుగుతుంది, NDA కూటమి ప్రభుత్వం లో ప్రతీ ఒక్క రైతుకు న్యాయం జరుగుతుంది , మీరు అధైర్యపడవద్దు అని ధర్నా



విరామింపచేసి వారికీ జ్యూస్ త్రాగించారు,
ఈ కార్యక్రమంలో తెలుగుదేశం–జనసేన–బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు శ్రేణులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు

జనసముద్రం న్యూస్
గన్నవరం ప్రతినిధి. ఆగస్టు.02.
పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజనం, బోధన పై ఆరా
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యా బోధనలతోపాటు నాణ్యమైన ఆహారం అందించాలని గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. ఈ రోజు మధ్యాహ్నం విజయవాడ రూరల్ మండలంలోని ఎనికేపాడు గ్రామంలో గల ప్రభుత్వ మండల పరిషత్ పాఠశాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు.



పాఠశాలను సందర్శించి విద్యార్థుల సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని రికార్డులను, రిజిస్టర్లను పరిశీలించారు. విద్యార్థుల నోటు పుస్తకాలను పరిశీలించారు. విద్యార్థులకు మెరుగైన విద్యతోపాటు, నాణ్యమైన ఆహారం అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు.

ఈ సందర్భంగా పిల్లలకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి తగు సూచనలు సలహాలు అందజేశారు. పాఠశాలలో అవసరమైన మరమ్మతులు చేపట్టేందుకు కావలసిన నిధులు విడుదల చేసి విద్యార్థులకు శుద్ధమైన త్రాగునీరు అందజేయాలనిసంబంధితఅధికారులనుఆదేశించారు

## ఎస్సీ వర్గీకరణ న్యాయమైనదని సుప్రీంకోర్టు తీర్పు
### వెంటనే అమలు చేయడానికి ప్రభుత్వం కృషి

గోకవరం. జనసముద్రం న్యూస్ ఆగస్టు 2
మండల కేంద్రమైన గోకవరంలో మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు పెరవలి పండు మాదిగ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేయడానికి ప్రభుత్వం ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ పండుగ వాతావరణం గా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల లోని మాదిగలు అందరు వచ్చి ఈ సంబరాల్లో పాల్గొని మొదట డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు పూలమాలలు వేసి పాలాభిషేకం చేశారు అనంతరం మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఘాజింగం సత్తిబాబు మాజీ జడ్పిటిసి పాలూరు బోసు బాబు పాల్గొని వారు మాట్లాడుతూ 30 సంవత్సరాల నుంచి ఏబిసిడి వర్గీకరణ కోసం చేస్తున్న పోరాటం ఇన్నాళ్లకు ఫలించిందని, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ చేసిన అలుపెరిగిన పోరాటానికి ఇప్పుడు విజయం లభించిందని ఇది యావత్ భారతదేశం రాష్ట్రంలో ఎస్సీ ఉప కులాలకు అందరికీ మేలు జరిగిందని ఇది ఒక కులం కోసం కాక ఉపకులాలుగా ఉన్నటువంటి 56 కులాల వారికి



న్యాయం జరిగిందని భావోద్వేగాలు వ్యక్తపరచడం జరిగిందని తెలిపారు. తరువాత మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు పెరువలిపండు మాదిగ మాట్లాడుతూ ఈ ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ పోరాటంలో అనేకమంది అమర వీరు లు కూడా అయ్యారని వారి యొక్క బలి యాగమే ఈరోజు వర్గీకరణ కావడానికి కారణమని తెలిపారు. అంతేకాకుండా కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత ఈ వర్గీకరణ కావడానికి వారు కూడా ఎంతో కృషి చేశారని తెలియజేశారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ వర్గీకరణ నిష్పత్తిని అమలు కావడానికి వెంటనే ప్రభుత్వాలు కూడా కృషి



చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చింతాటి అప్పారావు అరసాల జాన్ ప్రసాద్ అరసాల మోహన్రావు బాతు ఆనంద్, గడ్డం అనిల్, వీరబాబు, మొర్త చిట్టిబాబు, గున్నూరు లాజరు, చింతాటి శ్రీను చింతపల్లి శ్రీను బాతు లక్ష్మణరావు పెరవలి శ్యామ్ పెరవలి దొరబాబు పెరవలి సురేష్ ఉల్లంపర్తి కిషోర్, ఉల్లంపర్తి మురళి, మొర్త దానియేలు, బాతు గంగరాజు చింతాటి చిట్టయ్య పెరవలి బాజీ పులి గుర్తు అనీలు, బొట్ట రామకృష్ణ మరియు తదితరి ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## పెరటి తోటల పెంపకం పై మహిళలకు అవగాహన మరియు శిక్షణ



గోకవరం. జనసముద్రం న్యూస్ ఆగస్టు 2
జిల్లా ప్రకృతి వ్యవసాయం మరియు రిలయన్స్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో గోకవరం మండలం రంప ఎర్రంపాలెం మరియు వెంకటాపురం గ్రామంలో మహిళలకు పెరటి తోటల




పెంపకం మీద అవగాహన మరియు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది
ఈ కార్యక్రమంలో APCNF కరణం మాధవి
ఈ కార్యక్రమంలో పాల్గొని వివరించడం జరిగింది. అంతేకాకుండా సమతుల్య పోషకాహారం మంచి పౌష్టికాహారం తీసుకోవడం వల్ల మన శరీరానికి కావలసిన పోషక పదార్థాలు ప్రోటీన్స్ కార్బోహైడ్రేట్స్ ఫాట్స్ విటమిన్స్ అందుతాయని చెప్పడం జరిగింది. అలాగే చిరుధాన్యాల కోసం చెప్పడం జరిగింది. మరియు మహిళలకు చిరుధాన్యాల గురించి దానివల్ల వచ్చే లాభాల గురించి చెప్పారు. మరియు తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం వచ్చేలా చెప్పడం జరిగింది. అలాగే 60 మంది మహిళలకు రిలయన్స్ ఫౌండేషన్ వార్చే 10 రకాలు విత్తనాలు మరియు నారు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రిలయన్స్ ఫౌండేషన్ ప్రోగ్రాం మేనేజర్ బర్రె నాగేశ్వరరావు మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కే సూర్య కుమారి, దుర్గాదేవి మరియు ఆ యా గ్రామాలలోని మహిళా రైతులు పాల్గొనడం జరిగింది.

## ఈనెల 4న డా.. అంజిరెడ్డి హాస్పిటల్ వారి ఉచిత మెగా వైద్యశిబిరం

జనసముద్రంన్యూస్, ఆగష్టు 2,
పల్నాడు జిల్లా, మాచర్ల.
4.8.2024 అనగా ఆదివారం మాచర్ల పట్టణంలోని రామాటాకీస్ లైన్ లో గల అంజిరెడ్డి హాస్పిటల్ నందు మెగా వైద్యశిబిరం ఏర్పాటు చేయడమైనది. ఈశిబిరంలో చెవి, ముక్కు, గొంతు కి సంబంధించిన వ్యాధులైన చెవిపోటు,చెవిలో చీము,రక్తం కారుట, వినికిడి లోపం,చెవిలో హెూరుమని శబ్దాలు రావటం,తల తిరగుట,కళ్ళు తిరుగుట, మైగ్రేయిన్, గొంతు నొప్పి, మింగుడు పడకుండా ఉండటం, గొంతుబొంగురుపోవటం,మాటలోస్పష్టతలేకపోవడం ,స్వరపేటికక్యాన్సర్,ట్యాన్సిల్స్,అడినాయిడ్స్,గురక సమస్యలు,ముక్కులో కండ పెరుగుట, ముక్కు దూలం వంకరగా ఉండటం తద్వారా తలెత్తే శ్వాస సమస్యలు, ముక్కునుండి రక్తం,చీము కారుట ,సైనసైటీస్, తద్వారా వచ్చే తలభారము,




తుమ్ములుమరియుఎలర్జీసమస్యలు,
ముక్కులో బలపములు ఉండి పోవటం,ముక్కు నుంచిచెడువాసనలు,వాసనలు పసిగట్ట లేకపోవడం. కిడ్నీ మరియు మూత్ర సంబంధిత వ్యాధులైన... కిడ్నీలో రాళ్ళు , కిడ్నీ వాపు, నొప్పి, మూత్రం లో రక్తం,మూత్రంలో మంట, యూరిన్ ఇన్ఫెక్షన్, మూత్ర నాళంలో రాళ్ళు, మూత్రంలో నొప్పి మొదలగు వ్యాధులు చూడబడును.ఓపి, అల్ట్రా సౌండ్ టెస్ట్, షుగర్ టెస్ట్,ముక్కు ఎండోస్కోపీ మరియు మందులు



ఉచితం.డాక్టర్‌లోకిరెడ్డిశ్రీనివాసరెడ్డి(ఎంఎస్,డిఎన్బి,ఎంఆర్ సిఎస్,పీడీసీసి,ఎఫ్ఎంఏఎస్, సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్&ల్యాపరోస్కోపిక్ సర్జన్) మరియు డాక్టర్ రాజేష్ వేపూరి(ఎంబీబీఎస్,ఎంఎస్,ఇఎన్టి,కోచిలర్ ఇంప్లాంట్ సర్జన్) డాక్టర్ ల పర్యవేక్షణలో ట్రీట్మెంట్ జరుగును. యన్.టి.ఆర్ వైద్య సేవ కార్డు కలవారికి ఉచిత సర్జరీలు చేయబడును. కావున ప్రతి ఒక్కరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకోగలరని కోరారు.

## సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమం



జనసముద్రం న్యూస్ కడప జిల్లా
మైదుకూరు ఆగస్టు 2
ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకిస్తూ మైదుకూరులో మాల మహానాడు బహుజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేయడం జరిగింది, రాష్ట్ర అధ్యక్షులు అందెల బాల ఓబయ్య రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వి విజయ జిల్లా అధ్యక్షుడు దేవిడ్ రత్నం బద్రి పల్లి పుల్లయ్య ఎన్.వి సుబ్బయ్య చిట్టిబాబు సామేలు ఇంకా మరియు మాల మహా నాయకులు పాల్గొనడం జరిగింది

## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పోలవరం ఎమ్మెల్యే చెర్రి బాలరాజు





జనసముద్రం న్యూస్, ఆగస్టు 02, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, ఏలూరు జిల్లా,

కొయ్యలగూడెం మండలం, కొయ్యలగూడెం గ్రామంలో NDA కూటమి గెలుపు కొరకు ఎన్నిక ముందు నుండి తన వంతు కృషి చేసినా వెంకటపతి రాజు ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీ & కరస్పాండెంట్ S.R.R.V. B. A. నరసింహా రాజు గారిని మర్యాదపూర్వకంగా కలిసిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి. బాలరాజు, నేడు కొయ్యలగూడెం టౌన్ తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ జేష్ఠ.రామకృష్ణ పుట్టినరోజు సందర్భంగా కొయ్యలగూడెం సెంటర్ లో కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి.బాలరాజు , ఈ కార్యక్రమంలో తెలుగుదేశం–జనసేన–బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు, శ్రేణులు, పాల్గొన్నారు.

# మంద కృష్ణ మాదిగ: 30 ఏళ్ల ఎస్సీ వర్గీకరణ చరిత్ర ఇదీ..

## పార్టీ బండ్ల ప్రసాద్, పగిడిపల్లి ప్రభాకర్

కామేపల్లి జనసముద్రం ఆగస్టు 2: మండలంలోని కొత్త లింగాల సెంటర్ నందు అంబేద్కర్‌విగ్రహంవద్ద,mrpsజాతీయ వ్యవస్థాపకులు శ్రీ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించటం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో mrps మండలఅధ్యక్షుడు పాటిబండ్ల ప్రసాద్ మాట్లాడుతూ. విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లలో ఎస్సీ ఉపవర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తాజా తీర్పు నేపథ్యంలో షెడ్యూల్డు కులాలను ఏ, బీ, సీ, డీ గ్రూపులుగా వర్గీకరించాలనే డిమాండ్‌తో, 1994లో ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా, ఈదుమూడి గ్రామంలో మొదలైన ఉద్యమం, ఆ తర్వాత, ఐదారేళ్లలోనే రాష్ట్రమంతా విస్తరించింది.

**అసలు వర్గీకరణ దేని కోసం?**

ఆనాడు మొత్తం 59 కులాలు షెడ్యూల్డు కులాల జాబితాలో ఉన్నాయి.

2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ జనాభా 1,38,78,078. వీరిలో మాదిగలు 67,02,609 మంది కాగా, మాలలు 55,70,244 మంది. అంటే మాదిగల జనాభా మాలలకన్నా దాదాపు 11.3 లక్షలు ఎక్కువన్నమాట.

మొత్తం ఎస్సీ జనాభాలో ఈ రెండు కులాల జనాభానే 80 శాతం వరకూ ఉండొచ్చనేది ఓ అంచనా. మిగతా 57 కులాల్లో పెద్ద సంఖ్య రెల్లి కులానిది. వీరు మూడు ఉత్తరాంధ్ర జిల్లాల్లో



ఎక్కువగా ఉంటారు. వృత్తి రీత్యా చూసినప్పుడు మాదిగలది చర్మకార వృత్తి. రెల్లి కులస్థులు ఒకప్పుడు మలాన్ని ఎత్తిపోస్తుండేవారు.

అయితే,ఈ కులాలన్నీ కూడా ఊరవతల వెలివాడల్లో నివసించినవే.సమాజంలోదారుణమైన అణచివేతను, అంటరానితనాన్ని, వివక్షను అనుభవించినవే. నేటికీ అట్టడుగుస్థాయిలో మిగిలిపోయినవే. అయినప్పటికీ, ఎస్సీల్లో కూడా 'ఎక్కువ', 'తక్కువ'లున్నాయి. ఉదాహరణకు,మాదిగల్నిమాలలుతక్కువగాచూస్తారు. అలాగే, మాదిగలు కూడా కొన్ని ఉపకులాల వాళ్లను తక్కువగా చూస్తుంటారు.

మానవహక్కుల కార్యకర్త బాలగోపాల్ మాటల్లో చెప్పుకోవాలంటే, 'ఇది దోపిడీ, అణచివేతలకు సంబంధించిన అంశం కాదు. ఇది అణచివేయబడ్డ సమూహంలోనే అసమానతలకు సంబంధించిన అంశం. అయితే, దీనికి మూలాలు మాత్రం వారిపై మోపిన హిందూ వర్ణవ్యవస్థలో, అందులో ప్రధాన భాగమైన నిచ్చెన మెట్ల కులవ్యవస్థలోనే ఉన్నాయి.'

ఎస్సీలకు మొత్తంగా 15 శాతం రిజర్వేషన్ కోటా ఉంది. అయితే, ఈ కోటాలో మాలలే ఎక్కువగా లబ్ధి పొందుతున్నారనే చర్చ నిజానికి 1970 దశకంలోనే మొదలైంది. 1972 నుంచి మొదలై, నేటి వరకు ముఖ్యమంత్రులు మారిన నేతలను ప్రతిసారీ "శ్రీ మంద కృష్ణ" మాదిగ కలిసి వర్గీకరణ పై సుదీర్ఘ త్యాగాల పోరాట ఫలితంగానే వర్గీకరణ బిల్లు చరిత్రలోమరోరానిదనిమాదిగ సోదరులు హర్షణయ్య వ్యక్తం ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులుమామిడాలమోహన్‌రావుమాదిగఎంఆర్పి ఎస్‌నాయకులు గుండ్ల ఆనందరావు మాదిగ ఎమ్మార్పీఎస్‌నాయకులుఎంకన్న మాదిగ ఎంఆర్పిఎస్ నాయకులు ఆడెపు బిక్షపతి మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు పగిడిపల్లి కాటయ్య మాదిగ ఎంఆర్పిఎస్ నాయకులు గుండ్ల చిరంజీవి మాదిగ ఎంఆర్పిఎస్ నాయకులు మంద రవి మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులుగుండ్ల మన్మధరావు మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు గుండ్ల రమేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు ఉపేంద్ర మాదిగ రాంబాబు మాదిగ ప్రభాకర్ మాదిగ, మాదిగ విద్యార్థులు యువత కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సి.యం చంద్రబాబు నాయుడిని కలిసిన మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి

జనసముద్రంన్యూస్, ఆగష్టు 2, పల్నాడు జిల్లా, మాచర్ల. వెలగపూడి సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాచర్ల నియోజకవర్గంలో ఉన్న పలు సమస్యల గురించి మరియు జరగాల్సిన అభివృద్ధి గురించి ముఖ్యమంత్రి తో చర్చించటం జరిగింది.



# అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు




- **తల్లి పాలతోనే తల్లి బిడ్డకు రక్షణ...**
- **గర్భిణీ స్త్రీలకు బాలింతలకు తల్లిపాలు అమృతం...**
- **తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కారం...**
- **అంగన్వాడి టీచర్ బెజవాడ శ్రీలత**

మునగాల ప్రతినిధి ఆగస్టు 02(జన సముద్రం న్యూస్) మునగాల మండల పరిధిలోని రేపాల గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం వన్ లో శుక్రవారం తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా తల్లిపాల ప్రాముఖ్యత గురించి గర్భిణి స్త్రీలకు మరియు బాలింతలకు అవగాహన కార్యక్రమం కల్పించడం జరిగిందని అంగన్వాడీ టీచర్ బెజవాడ శ్రీలత తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గర్భిణీ స్త్రీలకు బాలింతలకు తల్లిపాలు అమృతం వంటివని పుట్టిన వెంటనే ముర్రుపాలు తాగిస్తే రోగ నిరోధక శక్తి పెరుగుతుందని, తల్లిపాలు ఇవ్వడం వలన తల్లులకు రొమ్ము క్యాన్సర్ రాకుండా కాపాడుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ జయమ్మ, ఏఎన్ఎంలు పద్మ, పావని, ఆశ కార్యకర్త జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# గడ్డబస్వాపురం లో తల్లిపాల వార్షికోత్సవము

జనసముద్రం చిన్నంబావి / ఆగస్ట్02

గడ్డ బస్వాపురం ప్రాథమిక పాటశాల అంగన్వాడీ కేంద్రంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, వైద్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన తల్లి పాల వారోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యాన్ని తెలియజేసేందుకు ప్రతి సంవత్సరం ఆగస్టు 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్నారన్నారు. తల్లి పాల వారోత్సవకార్యక్రమాలను జిల్లాలో నిర్వహించేందుకు అంగన్ వాడీ సిబ్బంది, వైద్య సిబ్బంది

ఈకార్యక్రమంప్రాముఖ్యతపైప్రజలకుతెలియజేయాలని, అధికారులు ఖచ్చితమైన ప్రణాళికతో ఉన్నారని, శాఖల సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. సీజనల్ వ్యాదులలో ప్రత్యేకంగా చిన్న పిల్లల ఆరోగ్య సమస్యలపై వైద్యాధికారులు దృష్టిసారించిప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. వారి ఆరోగ్యం పై ప్రత్యేకంగా పర్యవేక్షించాలన్నారు. బరువు తక్కువ ఉన్న పిల్లల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. వైద్యశాఖ, అంగన్వాడీ సిబ్బంది,





పంచాయతీ రాజ్ వారు, విద్యాశాఖ వారు పిల్లలపై ప్రత్యేక దృష్టి వహించాలన్నారు. ఉన్నతాధికారుల సలహా, సూచనలు పాటించి సిబ్బంది

ఈకార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.

తల్లి పాలతోనే బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటుందని, బిడ్డ పుట్టిన గంటలోపు బిడ్డకు ముర్రుపాలు తాగించాలన్నారు. తల్లిపాలను మించిన ఔషదం లేదని అన్నారు. దీంతో బిడ్డ రక్తహీనత బారినపడకుండా ఉంటుందని తొలిదశలో శిశువును అంటువ్యాధుల నుంచి కాపాడటమే కాకుండా మనోవికాసానికి తోడ్పడతాయని అన్నారు.

జిల్లా సంక్షేమ అధికారి మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోపే పాలిచ్చేలా తల్లికి సాయం చేయాలన్నదే వారోత్సవాల ఉద్దేశం అని, నవజాత శిశువు ఆరోగ్యంగా పెరగడానికి తల్లిపాలు ఎంతగానో దోహదపడతాయని, తల్లి పాల ప్రాముఖ్యతను వివరించేందుకు అంగన్వాడి కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తున్నామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ వేణమ్మ, పంచాయతీ సెక్రెటరీ రమేష్ రెడ్డి, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు కర్ణాకర్, టెక్నికల్ అసిస్టెంట్ గోపాల్, ఆయా పుష్పవతి, ఆశ వర్కర్ పుష్పావతి గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న ఒప్పిచర్ల విఆర్ఓ కోటేశ్వరరావు

## స్వంత ఖర్చులతో గుంటూరు గవర్నమెంట్ హాస్పిటల్ కు వెళ్లి పెన్షన్ అందించిన .ఒప్పిచర్ల వీఆర్ఓ కోటేశ్వరరావు

జనసముద్రంన్యూస్, ఆగష్టు 2, పల్నాడు జిల్లా, కారంపూడి మండలం. మండలంలోని ఒప్పిచర్ల గ్రామంలోని పొట్టి శ్రీరాములు కాలనీ ఎదురుగా ఉన్న ఎస్సీ కాలనీలో నివాసం ఉంటున్న బత్తుల పున్నారావు శుక్రవారం అనారోగ్యంతో బాధపడుతూ గుంటూరు జనరల్ హాస్పిటల్ లో చేరారు కూటమి ప్రభుత్వ ఆదేశాల మేరకు 100% కవర్ అవ్వాలని సదుద్దేశంతో గుంటూరు జనరల్ హాస్పిటల్ కి తన స్వంత ఖర్చులతో వెళ్లి బత్తుల పున్నారావుకు అదే గ్రామానికి చెందిన బోల్నేడి లక్ష్మమ్మ అనే మహిళకు పెన్షన్ ఇచ్చి తన మానవత్వాన్ని చాటుకున్నారు. వారి కుటుంబీకులు ప్రభుత్వ అధికారి అయిన వీఆర్ఓ కోటేశ్వరరావు కు ధన్యవాదాలు తెలిపారు.



# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ







యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు.02, భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ బీబీనగర్:– సుప్రీంకోర్టులో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు అనుకూలంగా తీర్పు వచ్చిన సందర్భంగా బీబీనగర్ మండలకేంద్రంలో గురువారం రోజున ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి,మరియు డాక్టర్ బాబు జగ్జీవన్ రావుకి పూలమాల వేసి మందకృష్ణ మాదిగకి పాలాభిషేకం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో బీబీనగర్ మండల అధ్యక్షులు మద్దూరి నరసింహారావు మాదిగ,ముఖ్యఅతిథి మాజీ జెడ్పిటిసిసభ్యులుసంధిగారిబసవయ్య,గోస్కొండసంజీవరావు,సోమారం శారద చంద్రయ్య,సోమారం శంకరయ్య, పెరుమండ్ల అమరేందర్,మద్దూరి జంగయ్య,బక్కన్న దేవదాసు,రక్తాన్ని కృష్ణ,పొట్ట నవీన్,చిలకమర్రిబసవయ్య,చిన్నగలఅశోక్,ములగరంపాండు,పొట్టమహేష్,మందబాలస్వామి,దేవరకొండశ్రీనివాస్,మంచాలనరహరి,పొట్టవిజయ్,మీసాలబాలరాజు,మంచాలనరసింహ,ముగిపాకసత్తయ్య,పొట్ట నరసింహారావు,పొట్టవెంకటేష్,కాడిగళ్ళబాబురావు,వందఉప్పలయ్య,భూషపాకమల్లేష్,కాడిగళ్ళసురేష్,గోపి,లక్ష్మణ్,మందశ్రీశైలం,చిన్నగలనర్సింగ్‌రావు,ముగిపాకగండయ్య,పెరుమల్ల జంగయ్య,సదువేల మహేందర్,మందమహేష్,మందస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అన్యాయం జరిగితే సహించేది లేదు: నరవ దంపతులు

## రాజకీయ భవిష్యత్తు మీ కోసమే అంకితం చేశాను



జనసముద్రం ప్రతినిధి, పెద్దాకడబూరు : నమ్ముకున్న కార్యకర్తల కోసం పని చేస్తామని, తమను నమ్ముకున్న ఏ ఒక్క కార్యకర్తకు అన్యాయం జరిగినా ఊరుకోమని టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, టీడీపీ మహిళా జిల్లా ఉపాధ్యక్షురాలు నరవ శశిరేఖ దంపతులు భరోసా ఇచ్చారు. శుక్రవారం పెద్దకడబూరులో నరవ స్వగృహం నందు టీడీపీ కార్యకర్తల సమావేశం జరిగింది. ఎవరూ అధైర్య పడొద్దని అండగా ఉంటామని, పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు అండగా ఉంటామన్నారు. అంతేకాకుండా గ్రామాలలో ఎవరైనా గాని అక్రమాలకు అన్యాయాలకు పాల్పడకూడదని అలాంటివారిని నేను ఉపేక్షించాలనికార్యకర్తలకు రమాకాంత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.మల్లికార్జున, భాష, మీసేవ ఆంజనేయులు, బొగ్గుల తిక్కన్న, వీరేష్ గౌడు డీలర్ అదాము ఇమ్మానీలు సుధాకర్ సందీప్ కిరణ్ ఆయా గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండల ప్రజా పరిషత్ నిధులతో సిసి రోడ్డుకు శంకుస్థాపన

జనసముద్రం న్యూస్,ఆగస్టు 02, కొయ్యలగూడెం మండల రిపోర్టర్: ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండలం బొడిగూడెం పంచాయితీ అంకాలగూడెం గ్రామంలో మండల ప్రజా పరిషత్ 5 లక్షల నిధులతో ఒ.సి ఏరియా లో సి.సిరోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది,

ఈ కార్యక్రమంలో సర్పంచి కడకట్ల.గడ్డియ్య, ఎంపీపీ గంజిమాల. రామారావు, ఎంపీటీసీ పి.జాన్ డేవిడ్ కింగ్, పలువురుమండలస్థాయి,గ్రామస్థాయి,తెలుగుదేశం, జనసేన, వైకాపానాయకులుకార్యకర్తలుశ్రేణులుపాల్గొన్నారు.



# దళిత బంధు పథకాన్ని పునర్ ప్రారంభించాలి

మునగాల ప్రతినిధి ఆగస్టు 02 (జనసముద్రం న్యూస్)

గత ప్రభుత్వం పెట్టినటువంటి మహా గొప్ప పథకం దళిత బందు పథకం అది దళితులకు ఆత్మబంధువు అలాంటిదళితబందు పథకాన్ని, పునర్ నిర్మించాలని అర్హులైన వారికి దళిత బందు కేటాయించాలని, ఈ పథకాన్ని మళ్లీ ప్రారంభించాలని అసెంబ్లీ ముట్టడి కి రంగం సిద్ధం చేసుకున్నటువంటి, దళితులను ముందస్తుగా అరెస్ట్ చేపియడం,తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుషత్వంగా దళితులపై ఉక్కు హుక్కుపాదం వేసి తొక్కడం జరుగుతుంది. తెలంగాణ దళితులపై ఇంత వివక్ష చూపటం సీఎం రేవంత్ రెడ్డి గారికి మాత్రమే సాధ్యం దళితుల అభివృద్ధి తట్టుకోలేనటువంటి సీఎం రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని తీసేయడం జరిగింది ఇప్పటికైనా పునరాలోచించి ఈ యొక్క పథకాన్ని ప్రవేశపెట్టి దళితులను కాపాడి దళితుల అభివృద్ధికి మీ వంతుగా సహకరిస్తారని కోరుకుంటున్నాం ఇలాంటి అక్రమ అరెస్టులు ఎన్ని చేసినా దళితుల పోరాటం




అనేది ఆగదు కచ్చితంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి దళితులు బుద్ధి చెప్పాలని కోరుకుంటున్నాం. ఈ యొక్క అక్రమ అరెస్టులు అయిన వారు మునగాల మండలం బి ఎస్ పి పార్టీ అధ్యక్షులు కోట మన్మధుడు, టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు కోట వెంకన్న, కోట ఆలీ బాబు,రాగిశెట్టి లింగయ్య,టిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు జిల్లపల్లి వంశీకృష్ణ, కొండమీది ప్రసాద్, మాతంగి నాని ,ముందస్తుగా అరెస్టు కావడం జరిగింది.

# పంగిడిగూడెం లో వేడుక గా జరిగిన తల్లిపాల వారోత్సవ కార్యక్రమం



జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి ఆగస్టు 2 ద్వారకాతిరుమల మండలం పంగిడిగూడెం గ్రామం లో శుక్రవారం ఉదయం జంగారెడ్డిగూడెం అంగన్వాడీ ప్రాజెక్ట్ కోడ్ నెంబర్ 105 అంగన్వాడి కేంద్రం నందు తల్లిపాల వారోత్సవాలను ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది.ఇందులో భాగంగా బాలింతలు,గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు, అలాగే ఈ కార్యక్రమంలో ఐ సి డి సి సూపర్వైజర్ మేరీ మాట్లాడుతూ ప్రసవం తర్వాత తల్లి ముందుగా బిడ్డకు ఇచ్చే పాలు అమృతం లాంటివని ఇది తల్లికి మాత్రమే సాధ్యమని తల్లిపాలల్లో విటమిన్ – ఎ" ఉంటుందని బిడ్డ ఆరు నెలలు పూర్తయ్యే వరకు తల్లిపాలు ఇవ్వాలని, తల్లి పాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఎం యల్ హెచ్ వి మాట్లాడుతూ తల్లిపాలు ఇచ్చేటప్పుడు పరిశుభ్రత పాటిస్తూ తగిన జాగ్రత్తలు పాటించాలనిబిడ్డపుట్టినప్పుడుతల్లిపాలుపట్టించాలని, బాలింతలు మంచి పోషకాహారం తీసుకుంటూ బిడ్డకు కేవలం తప్ప ఆహారం ఇవ్వకూడదని, పోత పాలు వల్ల వచ్చే నష్టాల గురించి వివరించారు, అనంతరం ర్యాలీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుకేసిని, హెల్పర్ సుశీల, ఆశా కార్యకర్త రత్నకుమారి తల్లులు తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# యాదాద్రి శ్రీవారికి సహస్రనామార్చన



యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు.02)
జనసముద్రం న్యూస్
యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో శుక్రవారం ఉదయం సుప్రభాత సేవ నిజాభిషేకం అనంతరంసహస్రనామార్చనశాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వామి,అమ్మవార్ల సహస్రనామ పఠనాలతో అర్చక బృందం,వేద పండితులు వివిధ రకాల పూలతో పూజలు నిర్వహించారు.పాంచరాత్రాగమ శాస్త్ర ప్రకారం సుమారు గంటలపాటు అర్చక పర్వాలు కొనసాగాయి.ఇందులో భక్తులు పాల్గొని మొక్కలు తీర్చుకున్నారు.

# అపన్న హస్తం కోసం ఎదురుచూపు



జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుజురాబాద్ ఆగస్టు 2
రొక్కడితే డొక్కాడని పరిస్థితిలో కాలం కన్నెరజేసింది..
అసలే బ్రతుకు జీవుడా అంటూ కాలం వెళ్లాడిస్తుంటే మాయ రాని రోగం వచ్చి జీవితాన్ని ఛిద్రం చేస్తుంది..

**వివరాల లోకి వెళ్తే**

హుజూరాబాద్ మండలం కనుకులగిద్ద గ్రామానికి చెందిన కొత్తూరి సువర్ణ (36) గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యానికి గురైంది. వైద్యుల సూచన మేరకు హైదరాబాద్ సోమాజిగూడ గుడ్ లైఫ్ రేహబిలేషన్ హాస్పిటల్ లో అడ్మిట్ చేశాను.వైద్యులు ఆమె బ్రెయిన్ లో రక్తం గడ్డ కట్టిందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఇప్పటివరకు మూడు లక్షల దాకా ఖర్చయింది.. ఇంకా 16 లక్షల దాకా ఖర్చవుతుంది అని డాక్టర్లు చెప్పారు. బతుకు జీవుడా అని కాలమెల్ల దీస్తుంటే అంత స్తోమత లేక స్నేహితులు బంధువులు దగ్గర అడిగిన వైద్యానికి డబ్బులు సరిపోవట్లేదు. కావున దయచేసి మీకు తోచిన సాయం అందించి నా భార్యను కాపాడాలని ఆమె భర్త జీవన్ కుమార్ వాపోతున్నాడు. దయ గుణం కలవారు 9492300284 ఫోన్ పే, గూగుల్ పే ద్వారా సహాయం చేసి ఆదుకోవాలని రెండు చేతులు జోడించి ప్రదేయపడుతున్నాడు

# చౌటుప్పల్ యాక్సిడెంట్ అనంతరం హైవేను ఊడ్చి,ట్రాఫిక్ ను వెంటనే సరిదిద్దిన పోలీసులకు కమిషనర్ అభినందన





మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ 02:
రాచకొండ పరిధిలోని చౌటుప్పల్లో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై జరిగిన ప్రమాదంలో రెండు భారీ లారీలు ఢీకొనడంతో ట్రాఫిక్ జామ్ అయి,బీరు సీసాలు,ఉల్లిపాయలు రోడ్డుకు అడ్డంగా చెల్లాచెదురుగా పడ్డాయి.పోలీసులు వెంటనే స్పందించి, వాహనదారులకు,ఇతర వాహనాలకు ప్రమాదకరంగా మారిన బీరు సీసా గాజు ముక్కలను స్వయంగా తొలగించి రోడ్డు శుభ్రం చేయడం జరిగింది.ఘటన జరిగిన వెంటనే వేగంగా స్పందించి ట్రాఫిక్ ను పునరుద్ధరించడంలో సమర్థవంతంగా పని చేసినందుకు రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఐపిఎస్ రాచకొండ కార్యాలయంలో సదరు పోలీసు అధికారులు మరియు సిబ్బంది ఇన్స్పెక్టర్ ఎం.విజయ్ మోహన్,ఏఎస్ఐ కే. శ్రీనివాస్,హెడ్కానిస్టేబుల్లు,ఎం.వెంకట్రెడ్డి,ఎస్.కె.వసి యుద్దీన్ మరియు కానిస్టేబుల్లు డి.శంకర్, కె.విజయ్ కుమార్,డి.వీరభద్రయ్య,పి.శోభన్ లను అభినందించి రివార్డు ఇవ్వడం జరిగింది.

# ఐసిడిఎస్ ఆద్వర్యంలో తల్లిపాల ప్రాముఖ్యత అవగాహన కార్యక్రమం



చొప్పదండి(జనసముద్రం న్యూస్):
చొప్పదండి మండలం ఆర్నకొండ గ్రామములో ఐసిడిఎస్ గంగాధర ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆగస్టు 1నుండి 7వరకు జరిగే తల్లిపాల ప్రాముఖ్యత కేవలం 6నెలల వరకు తల్లిపాలు పట్టించుట 6నెలలు నిండిన తరువాత అనుబంధపోషకహారం మొదలు పెట్టాలని 2సంవత్సరాల వరకు తల్లిపాలు కొనసాగించాలని తల్లిపాలు పట్టించు విధానాలు పోస్టర్స్ ద్వారా అవగాహన కలిపించడం జరిగింది అని, పోషకాహార ప్రాముఖ్యత గూర్చి తెలిపారు. మండలములోని అన్ని గ్రామాలలో ఈ ప్రోగ్రాం నిర్వహిస్తున్నమని ఐసిడిఎస్ సూపర్ వైజర్ రమాదేవి తెలిపారు.ఈ కార్యక్రమానికి శశికుమారి పల్లె దావఖానా డాక్టర్ సమీరా జబ్రీన్ అంగన్వాడీ టీచర్స్ అమృత లక్ష్మి ఆశ వర్కర్లు, తల్లులు హాజరు అయ్యారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు బొర్రజు లింగన్న
- వెంటనే స్పందించిన ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ ఆగస్టు 2
మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం కౌసల్య దేవి పల్లిగ్రామానికి చెందిన చల్ల నరసింహారెడ్డి ఆరోగ్య పరిస్థితి బాలేనప్పుడు ఆస్పత్రిలో లక్షల రూపాయలు ఖర్చు అయినయి అని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు బొర్రాజు లింగన్న విషయం తెలుసుకొని వెంటనే తక్కెలపల్లి రవీందర్ రావు ఎమ్మెల్సీ కి విషయం తెలియజేయగానే వెంటనే సీఎంఆర్ఎఫ్ ద్వారా డబ్బులు ఇప్పియడం జరిగింది నేడు అతని స్వగ్రామంలో లింగన్న చెక్కు అందించడం జరిగినది అనంతరం ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్రావు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు కార్యక్రమంలో చల్ల మధు మంద సావిత్రి

# ఉపాధ్యాయులను సన్మానించిన మున్సిపల్ చైర్మన్





చౌటుప్పల్ జనసముద్రం న్యూస్ ఆగస్టు 02
చౌటుప్పల పట్టణ కేంద్రంలోని తంగడపల్లిలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు మోట సత్తయ్య, శ్రీమతి రమాదేవి గారు మౌళిక వసతులు కుట్టుమిషన్ & కుర్చీలను బహుకరించడం జరిగినది.ఆ పాఠశాలకు సహకరించినటువంటి
ఆ ఉపాధ్యాయులను మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు శాలువతో కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీమతి ఉబ్బు వరమ్మ వెంకటయ్య, ఆలే నాగరాజు పాల్గొన్నారు.

# 30 సంవత్సరాల మందకృష్ణ పోరాటానికి ఫలితం ఈ తీర్పు

- తిప్పారపు లక్ష్మణ్ మాదిగ ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి,ఎం జె ఎఫ్ ఇంచార్జ్
- మాదిగల కలను నెరవేర్చిన మోడీ కార్పొరేటర్ రాజలక్ష్మి



మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ ఆగస్టు 02:
మల్కాజిగిరి,ఆగస్టు02 30 సంవత్సరాల అల్పరుగని పోరాట యోధులు మందకృష్ణ మాదిగ పోరాట ఫలితం ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పు అని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయ కార్యదర్శి, మాదిగ జర్నలిస్టు ఫోరం జాతీయ ఇన్చార్జ్ తిప్పారపు లక్ష్మణ్ మాదిగ అన్నారు.శుక్రవారం మల్కాజిగిరి ఆనంద్ బాగ్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణ పైసలు కోర్టు తీర్పును సాగదీస్తూ మాదిగ జర్నలిస్టు ఫోరం మల్కాజిగిరి జిల్లా ఇంచార్జ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తిప్పారపు లక్ష్మణ మాదిగ, వినాయక నగర్ కార్పొరేటర్ రాజ్యలక్ష్మి, ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు రామచందర్ మాదిగ, వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు ఎన్ వినయ్ లు పాల్గొన్నారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరంమిఠాయిలుపంచుకొనిసంబరాలు చేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాదిగ మాట్లాడుతూ 70 సంవత్సరాల ఆకాంక్షల 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంతో కేంద్ర ప్రభుత్వం,ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన హామీ మేరకు సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు కోసం కమిటీని వేసి వేగవంతం చేసిన మోడీకి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల అలుపెరుగని పోరాటం ఈ విజయాన్ని చేకూర్చిందని చెప్పారు. అంబేద్కర్ సాగించిన రిజర్వేషన్ ఫలాలు అందరికీ పంచడమే ఈ తీర్పు ఉద్దేశం అని పేర్కొన్నారు. 30 సంవత్సరాల తన జాతి కోసం పోరాటం చేసిన 30 సంవత్సరాల తన జాతి కోసం పోరాటం చేసి ఎన్నో కష్టనష్టా లను ఎదుర్కొని భారత ప్రధాని నరేంద్ర మోడీని సైతం ఒప్పించి తన సామాజిక వర్గాల మీటింగ్లో భాగంగా నరేంద్ర మోడీ నోటితో ఎస్సీ వర్గీకరణ ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేసి అతి త్వరలో ఎస్సీ వర్గీకరణ చేస్తామని మాట తీసుకుని ఈరోజు సుప్రీంకోర్టులో ఎస్సీ వర్గీకరణకు ఎలాంటి ఆటంకం లేకుండా తీర్పు తీసుకువచ్చిన మహా నాయకుడు మందకృష్ణ మాదిగ అన్నారు. అదే మాట ప్రకారం నరేంద్ర మోడీ తీర్పుతోందాగా వచ్చేందుకు కమిటీని వేసి సహకరించినందుకు ఎస్సీ ఎస్టీల తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నాను లక్ష్మణ్ చెప్పారు. కార్పొరేటర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ సమాజంలో అన్ని వర్గాలు రాజ్యాంగ ఫాలాలను సమానంగా పంచుకోవాలని నరేంద్ర మోడీ ప్రభుత్వం అందరికీ న్యాయం చేసేందుకు ముందుకు వెళుతుందని ఈ తీర్పు ఉదాహరణ అని తెలిపారు. సామాజిక న్యాయానికి కట్టుబడి బిజెపి ప్రభుత్వం మోడీ నాయకత్వంలో ఈ ఉద్యమానికి మద్దతు తెలిపారని మాదిగల ఉద్యమస్ఫూర్తి ఎంతో గొప్పదని ఆమె అన్నారు.
ఈ కార్యక్రమంలో ఎం జె ఎఫ్ రాష్ట్ర నాయకులు జాన్, జన్ను నరేష్,తుపాకుల రమేష్, ప్రభాకర్, వినయ్,అభి,బిజెపి నాయకులు ఓం ప్రకాష్,సాయి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ప్రజా ప్రతినిధులు గవర్నమెంట్ అధికారులు

- రాంపురం హై లెవెల్ బ్రిడ్జి నిర్మిస్తానని దశాబ్దాలు గడుస్తున్నా పట్టించుకోని అధికారులు.
- విద్యార్థులు సైతం స్కూల్ కి వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నారు.



జనసముద్రం న్యూస్ ఆగస్టు 2
మహబూబాద్ జిల్లా గార్ల మండలంలో పాకాల ఏటిపై రాంపురం మధ్య వంచ గ్రామాలకు వెళ్లడానికి గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు విద్యార్థుల సైతం స్కూల్ కి వెళ్లడానికి పాకాల ఏటిపై పోవడానికి దారి లేక రైల్వే ట్రాక్ పై నడుచుకుంటూ వెళ్తున్నారు రాజకీయ నాయకులకు ఎలక్షన్లు వచ్చినప్పుడు మాత్రమే రాంపురం బ్రిడ్జిపై ప్రేమను కురిపిస్తారు రాజకీయ నాయకుల వాగ్దానాలతో దశాబ్దాలు గడుస్తున్నాయి అయినా రాంపురం హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం జరగటం లేదు ప్రజల ప్రాణాలు పోతున్న పట్టించుకునే నాధుడే లేదు పార్టీలు మారుతున్నాయి రాజకీయ నాయకులు మారుతున్నారు అయినా బిడ్జి నిర్మాణం మాత్రం జరగడం లేదు 2014 కంటే ముందు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కనకయ్య ఎమ్మెల్యేగా గెలిచారు ఆ తర్వాత నియోజకవర్గ అభివృద్ధి కోసం పార్టీ మారి టిఆర్ఎస్ ప్రభుత్వం లోకి చేరారు అయినా రాంపురం బిర్జి నిర్మాణం జరగలేదు ఆ తర్వాత ఇల్లందు నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి హరిప్రియ ఎమ్మెల్యేగా గెలిచారు వారు వాగ్దానం చేశారు ఎంపీ కవిత మంత్రి సత్యవతి రాథోడ్ మా హయాంలో ప్రభుత్వంతో పోరాటం చేసి బ్రిడ్జి నిర్మాణం చేస్తామని మాట ఇచ్చారు ఆయన నిర్మాణం జరగలేదు ఈసారి తిరిగి మళ్లీ కాంగ్రెస్ పార్టీ ఇల్లందు నియోజకవర్గంలో ఎమ్మెల్యే కనకన్న గెలిచారు అయినా బ్రిడ్జి నిర్మాణం జరుగుతుందా లేక ప్రజల ప్రాణాలు నీటికి ఆహుతి కావాల్సిందేనా సంవత్సరాలుగడుస్తున్నాయిప్రభుత్వాలుమారుతున్నాయి రాజకీయ నాయకులు మారుతున్నారు ఆయన ప్రజల ప్రాణాలు పట్టించుకునే నాధుడే లేదు ఇకనైనా ప్రభుత్వం చొరవ తీసుకొని రాంపురం వెళ్లడానికి పాకాల ఏటిపై బ్రిడ్జి నిర్మాణం చేయాలనిఉమ్మడిపంచాయితీ రాంపురం మధ్యవంచ గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
సీజనల్ వ్యాధులతో రాంపురం గ్రామస్తులు గార్ల ఖమ్మం హాస్పిటల్ కి వెళ్లడానికి ప్రాణాలు అరిచేతులు పెట్టుకొని రైల్వే ట్రాక్ పై కాలినడక ప్రయాణం చేస్తున్నారు.
రాంపురం ఉమ్మడి పంచాయతి ప్రజల బాధలను పట్టించుకోండి ప్రజాప్రతినిధులు ఏమ్మెల్యే, ఎంపీ, మంత్రులు,రాంపురం పంచాయతీ ప్రజలు
సీజనాలు జ్వరాలతో గార్ల- ఖమ్మం హాస్పిటల్ కి పోవడానికి ప ట్టాలపై నడవలేక ప్రైవేట్ వాహనాలలో పోలేక ఎన్నో ఇబ్బదులు పడుతున్నారు, ఇంకానేనా మన ఏమ్మెల్యే గారు ఎన్నికల్లో రాంపురం గార్ల పాకాల ఏట్టి పై బ్రిడ్జి నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చారు, హామీన తొందరగా నెరవేర్చాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# ప్రత్యేక కార్యాచరణ తో స్వచ్ఛదానం-పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ ఆగస్టు 2
ప్రత్యేక కార్యాచరణ తో స్వచ్ఛదానం-పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, అందుకు అవసరమైన యాక్షన్ ప్లాన్ ను అధికారులు రూపొందించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.
శుక్రవారం ఐ.డి.ఓ.సి లోని కాన్ఫరెన్స్ హాలులో స్థానిక సంస్థలు, రెవెన్యూ అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టొప్పో,ఎం.డేవిడ్, డి.ఎఫ్.ఓ బత్తుల విశాల్, సంబంధిత లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో ఆగస్టు 5 వ తేదీ నుండి 9 వరకు నిర్వహించే స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం యాక్షన్ ప్లాన్ పై సమీక్షా సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆగస్టు 5 వ తేదీ నుండి 9 వరకు నిర్వహించే స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం జిల్లాలో విజయవంతం చేయడానికి అన్ని శాఖల అధికారులు, స్పెషల్ అధికారులు ,సిబ్బంది ప్రత్యేక కార్యాచరణతో పనులు చేపట్టాలని, జిల్లాలోని ప్రతి గ్రామంలో, పట్టణంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం ఈ ఐదు రోజులలో ఎక్కడెక్కడ ఏ పనులు చేపడుతారో, ఆ పనుల యొక్క యాక్షన్ ప్లాన్ ను, రోజు వారీగా చేసే పనుల యొక్క డాక్యుమెంటేషన్ నివేదికలను రోజువారీగాపంపాలనిఅన్నారు.వైద్య,విద్యా,సంక్షేమ, పంచాయతీ, ఆర్.అండ్.బి, వివిధ శాఖల మండల, గ్రామ స్థాయి అధికారులు, పాఠశాల కమిటీలను, స్వచ్ఛంద సంస్థలు, స్వయం సహాయక బృందాల ప్రమేయం తో తమ కార్యాచరణ పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. ఆదేవిధంగా అర్బన్ ఏరియాలలో మునిసిపల్ కమిషనర్లు శానిటేషన్ పై బిల్ కలెక్టర్లు, సూపర్ వైజర్స్, స్పెషల్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులను కలుపుకొని ఈ ఐదు రోజుల కార్యక్రమంపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అమలు చేయాలన్నారు. కార్యక్రమం మొదలు అయ్యే రోజున గ్రామ, పట్టణాల్లో కార్యక్రమంపై అవగాహన ర్యాలీలు నిర్వహించాలని అన్నారు.
అనంతరం జిల్లాలోని పలు మండలాల తహశీల్దార్, ఎం.పి.డి.ఓలతో జూమ్ సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ ఆగస్టు 5న జిల్లాలోని అన్ని గ్రామాలలో, ప్రతి పట్టణ వార్డులో స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని ప్రారంభించాలని, ఆగస్టు 6నత్రాగునీటి సరఫరా, ఇంకుడు గుంతల నిర్మాణం, ఆగస్టు7నమురికి కాల్వలను, నీటి నిల్వ ప్రాంతాలను శుభ్రం చేయడం, గుంతలను పూడ్చడం, ఆగస్టు 8న సీజనల్ వ్యాధుల నియంత్రణపై అవగాహన, వీధి కుక్కల దాడుల నివారణ చర్యలు, ఆగస్టు 9న డ్రై డే, ప్రభుత్వ సంస్థలను శుభ్రం చేయడం వంటి పనులపైనిర్దిష్ట కార్యాచరణ చేపట్టి, అన్ని యాక్టివిటీ పనులను క్షేత్ర స్థాయిలో జరిగేలా సన్నాహక చర్యలు తీసుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ప్రతి ఒక శాఖ ఇతర శాఖల సమన్వయంతో పండుగ వాతావరణంలో ప్రజారోగ్య కార్యకలాపాలు సమర్థవంతంగా నిర్వహించేందుకు పక్కాప్రణాళికతోకార్యక్రమాలరోజువారీడాక్యుమెంటేషన్వివరాలనుసిద్ధం చేసుకొని అమలు చేయాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో జెడ్.పి.సీ.ఈ.ఓ నర్మద, సంక్షేమ అధికారి వరలక్ష్మి, ఎక్సైజ్ అధికారి కిరణ్ కుమార్, బిసి డెవలప్మెంట్ అధికారి నరసింహస్వామి, సి.పి.ఓ సుబ్బారావు, ఏ.డి సర్వే ల్యాండ్స్ అధికారి నరసింహమూర్తి, గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్, పంచాయతీ అధికారి హరిప్రసాద్, వ్యవసాయ అధికారి అభిమన్యుడు, ఉద్యానవన అధికారి మరియన్న, వివిధ శాఖల జిల్లా అధికారులు, మునిసిపల్కమిషనర్లు, తహశీల్దార్, ఎం.పి.డి.ఓ.లు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ అనుకూల తీర్పు మాదిగల సుదీర్ఘ పోరాట ఫలితం: కొత్తపల్లి సైదులు

జనసముద్రం న్యూస్, మిర్యాలగూడ, ఆగస్టు 2: భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు పరిధిలో ఉన్న సున్నిత అంశమైన మాదిగల సుదీర్ఘ పోరాటం ఎస్సీల ను ఏ,బి,సి,డి లుగా వర్గీకరించే విషయం ఏడుగురు ప్రధాన న్యాయమూర్తుల ఆధ్వర్యంలో 6 గురి తో అనుకూలంగా వచ్చిన మాదిగల యొక్క కోరిక ఎస్సీ వర్గీకరణ సమంజసమే అని తీర్పు చెప్పిన సందర్భంగా మిర్యాలగూడలోని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఇందుకు సహకరించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సామాజిక కార్యకర్త , దళిత ఉద్యమ నేత ,దళితరత్న కొత్తపల్లి సైదులు కృతజ్ఞతలు తెలిపారు.



**కొత్తపల్లి సైదులు మాట్లాడుతూ..**

దళితులుప్రత్యేకంగాదగా పడిన దళిత ఉపకులాలకు అందరికీ న్యాయం జరగాలని 30 సం.ల మాదిగ సోదరుల సుదీర్ఘ పోరాట పలితం ఈ రోజు సాకారం కాబోతుందని ఈ విజయం ఏ ఒక్కరిని కించపర్చేది కాదని దళిత ఎస్సీ సోదరు లందరూ సానుకూలంగా తీసుకోవాలని కోరుతూ ..మనలో కొందరికైన లేదా మన తర్వాత తరాలకు అయినా మంచి జరగాలనే పోరాటం లో ఎందరో దళిత వీరులు ప్రాణాలు అర్పించిన పలితం నేడు సాకారం కాబోతుందని ఎంతో మంది దళిత సోదరుల త్యాగాలు, మా కుల సంఘాల అందరి పోరాటం వృధా కాలేదని అన్నారు. ఈ పోరాటంలో పరోక్షం గా,ప్రత్యక్షం గా ఉద్యమానికి సహకరించి వెన్ను దన్నుగానిలిచినదళితఉద్యోగులకు,దళితఉద్యమకారు లకు,ఎందరో దళితనాయకులకు అందరికీ ఉద్యమ వందనాలని సుప్రీంకోర్టు సూచనకు అనుగుణంగా త్వరలోనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒక ఆర్డినెన్స్ తీసుకొచ్చిఎస్సీవర్గీకరణకుఅనుకూలంగాకార్యాచరణ చేపట్టాలనిఅన్నారు.

# పిల్లలతో పని చేయిస్తే కఠిన చర్యలు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ ఆగస్టు 2

పిల్లల బంగారు భవిశ్యత్తు కు బాటలు వేద్దాం

చిన్నపిల్లలతోవెట్టి చాకిరీ చేయిస్తున్న యాజమాన్యం పై కేసులు ు- మహబూబాబాద్ జిల్లా ఎస్పీ... సుధీర్ రాంనాథ్ కేకన్ ., ఐపీఎస్ బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకై తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ వివిధ శాఖల సహకారంతో ప్రతి ఏటా రెండుసార్లు జనవరి నెలలో ఆపరేషన్ స్మైల్ మరియు జూలై నెలలో ఆపరేషన్ ముస్కాన్ వంటి కార్యక్రమాలను నిర్వహించి అనేక మంది బాలకార్మికులకు విముక్తి కల్పించడం జరుగుతుంది అన్నారు. ఇందులో భాగంగానే ఈ సంవత్సరం అపరేషన్ ముస్కాన్ - ఎక్స్ అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య నేతృత్వంలో 20 మంది బాల కార్మికులకు విముక్తి కల్పించడం జరిగింది. ఇందులో 2 మంది అమ్మాయిలు ఉండగా 18 మంది బాలురు ఉన్నారు..

వారిని సిడబ్ల్యుసి టీసీపీఓ వారికి అప్పగించడం జరిగిందని, తదుపరి పిల్లలను చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరచి పిల్లలకు, వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. బాలలను కార్మికులుగా పెట్టుకున్న యజమానులపై



మొత్తం 05 మంది పై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు.

**ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..**

ఇప్పటికీ ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న సమస్యల్లో బాల కార్మిక వ్యవస్థ ఒకటిని, కార్మికులుగా పనిచేసే 5 నుంచి 14 సంవత్సరాలలోపు పిల్లల్ని బాలకార్మికులుగా పరిగణిస్తారని, పిల్లలు ఎవరైనా బాలకార్మికులుగా ఉన్నారంటే వారి ప్రాథమిక హక్కులకు భంగం కలిగినట్లేనని, పరిశ్రమలు, వ్యవసాయం, ఇటుక బట్టీలు,నిర్మాణ రంగం, కర్మాగారాలలో, హెూటల్స్‌లో, రైల్వే, బస్సు స్టేషన్‌లు, బిక్షాటన, సేవలు సహా అనేక రంగాల్లో బాలలు కార్మికులుగా పనిచేస్తున్నారని, బాల కార్మికులుగా కొనసాగినవారు. వీరికి సరైన విద్య లేకపోవడంతోఉపాధిఅవకాశాలుతగ్గిపోతున్నాయని, పోటీతత్వంతో నిండిన సమాజంలో అన్నిరకాలుగా వెనుకబడిపోతున్నారన్నారు. పెద్దవారయ్యాక సరైన ఉపాధి దొరకని కారణంగా పలువురు నేరాలకు పాల్పడుతున్నారని,ఉపాధిమార్గాలు వెతుక్కునేందుకు సరైన మార్గదర్శనం, ఆర్థిక తోడ్పాటు లేకపోవడం, నైపుణ్యలేమి వంటి కారణాల వల్లే ఇలా మారుతున్నారని, నేటి బాలలే రేపటి పౌరులని..! చిన్నారులే దేశ ప్రగతికి సోపానాలని..! కానీ అభివృద్ధిలో పరుగులు పెడుతున్న నేటి హైటెక్ యుగంలోనూ ఇంకా వెట్టిచాకిరి వ్యవస్థ చిన్నారుల బాల్యాన్ని చిదిమేస్తోందిని..! బాలకార్మిక వ్యవస్థ.. చిట్టి చేతులను చిత్ర హింసలు పెడుతోందన్నారు. జిల్లాలో ఎక్కడైనా బాలకార్మికులు కనబడితే వెంటనే డయల్ 100 కి గాని, 1098 చైల్డ్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్‌కు గాని ఫోన్ చేసి సమాచారం అందించాలని తెలియజేశారు.

# స్వర్ణగిరి క్షేత్రాన్ని సందర్శించిన త్రిదండి చిన్న జీయర్ స్వామి

- **చిన్న జీయర్ స్వామి నేతృత్వంలో అంగరంగ వైభవంగా శ్రీనివాసుని కళ్యాణం**
- **స్వర్ణగిరీశునికి కుటుంబ సమేతంగా దర్శించుకున్న మై హెూమ్స్ అధినేత జూపల్లి రామేశ్వరరావు**
- **స్వామి వారి కళ్యాణంలో 800 మంది భక్తులు పాల్గొన్నారు**
- **ఉదయదేవేరుల సమేతంగా భక్తులకు దర్శనమిచ్చిన స్వర్ణగిరి శ్రీనివాసుడు**

జనసముద్రం న్యూస్ ఆగస్టు 2:

యాదాద్రి తిరుమల స్వర్ణగిరి క్షేత్రాన్ని శుక్రవారం రోజు శ్రీశ్రీశ్రీ త్రిదండి రామానుజ చిన్న జీయర్ స్వామి , మై హెూమ్స్ అధినేత జూపల్లి రామేశ్వరావు దంపతులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలునిర్వహించి జీయర్ స్వామి దివ్యకారములతో స్వామివారికి మంగళహార గ్రామ సమర్పించడం జరిగింది.

శుక్రవారం రోజు ఉదయం తెల్లవారుజామున 5 గంటలకు ఆలయ అర్చకులు మేలుకొలుపుతూ సుప్రభాత సేవను నిర్వహించారు. 6 గంటలకు



స్వామివారికి సువర్ణ బిందె తీర్థాన్ని నిర్వహించి..7 గంటలకు వేయి నామాలను పటిస్తూ శ్రీ వెంకటేశ్వర స్వామికి సహస్రనామార్చన గావించారు. అనంతరం స్వామి వారికి మాడ వీధుల్లో పలు రకాల పూలదండలతో తోమాల సేవను నిర్వహించారు. అనంతరం దేవస్థానంలో ఆరుద్ర నక్షత్రం సందర్భంగా శ్రీ రామానుజుల స్వామివారికి ఆలయ అర్చకులు నవ కలశ ఆరాధన మరియు అభిషేకాలు నిర్వహించే మంగళహారధులను సమర్పించారు. నిత్య కళ్యాణం పచ్చ తోరణం కార్యక్రమంలో భాగంగా త్రిదండి రామానుజ చిన్న జీయర్ స్వామి నేతృత్వంలో నేడు ఉదయం 10 గంటల 30 నిమిషాలకు స్వర్ణగిరి క్షేత్రంలో శ్రీనివాసుని కళ్యాణం ఆలయ ప్రధానార్చకులు తిట్టకవి శ్రవణా చార్యులు దివ్యకరములచేఅంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. స్వామి వారి కళ్యాణంలో సుమారు 800 మందికి పైగా భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు అయ్యారని వారందరికీ చిన్న జీయర్ స్వామి ప్రత్యేక ఆశీస్సులను అందించారు. సాయంత్రం స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి మాడవీధులలో ఊరేగిస్తూ భక్తులందరూ గోవింద నామాలను పటిస్తూ మేళ తాళాల , మంగళ వాయిద్యాలు నడుమ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను నిర్వహించిన అనంతరం ఆలయ ఆవరణలో సహస్ర దీపాలంకరణ మరియు ఉయ్యాలలో స్వామివారి ఉదయదేవేరుల సమేతంగా భక్తులకు దర్శనమిచ్చారని ఆలయ ధర్మకర్త మానేపల్లి రామారావుచైర్మన్లుమానేపల్లి గోపికృష్ణ మురళీకృష్ణలు తెలియజేశారు.

# మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

జనసముద్రం న్యూస్ కోహెడ ఆగస్టు 2:

సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం ఈ మేరకు పాలు పోసి కృతజ్ఞతలు తెలిపారు.మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిని స్థాపించిన తర్వాత 30 ఏళ్ల సుదీర్ఘ ఉద్యమానికి సుప్రీంకోర్టు జస్టిస్ సీజే చంద్రచూడు ఆధ్వర్యంలోని ఏడుగురు కమిటీ సభ్యుల 6:1 ధర్మాసనం తీర్పుకు అభినందనలు తెలియజేశారు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు కోహెడ మండల కేంద్రంలో డా. వేల్పుల జయ్ శంకర్, మంద మల్లేశం ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్టీల ఏబిసిడిల వర్గీకరణ సుప్రీంకోర్టు ద్వారా విభజించిన అనంతరం ఉద్యమ విజయోత్సవ సంబరాలు జరుపుకోవడం జరిగిందని మంద మల్లేశం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ధర్మానికి అధర్మానికి జరిగిన యుద్ధంలో మాదిగల చిరకాల కోరిక అయినా ఎస్సీ వర్గీకరణ 30 సంవత్సరాల పోరాటానికి భారతదేశ అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పు అపురూపమైనదని కొనియాడారు. ఎస్సీ ఎస్టీలలో వర్గీకరణ సమర్థనీయమని తీర్పునివ్వడం దేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ విషయం ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో



అసువులు బాసిన మాదిగ అమరవీరులకు ఆత్మసంతృప్తిని ఇచ్చే రోజు ఈ ఉద్యమానికి అన్ని రకాలుగా గత 30 ఏళ్లుగా సహాయ సహకారాలు అందించిన అన్ని వర్గాల ప్రజలకు ప్రజాస్వామ్య వాదులకు మరియు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు హృదయపూర్వక ఉద్యమాభి వందనాలు సుప్రీంకోర్టు తీర్పు న్యాయాన్ని ధర్మాన్ని నిలబెట్టిందని వెల్లడించారు. ధర్మాసనం తీర్పు సామాజిక న్యాయం వైపు నిలబడిందని ఆయన అన్నారు. ఈ తీర్పు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు రాజ్యాంగ స్ఫూర్తి కి నిలువెత్తు దర్శనామని అన్నారు. కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు వేల్పుల సంపత్ మాజీ జెడ్పిటిసి పొన్నాల లక్ష్మణ్ మాజీ సర్పంచ్ మంద రాజయ్య సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు వలస సుభాష్ ఎమ్మెస్ పి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీహరి అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు వేల్పుల జాన్ కొంకటి జితేందర్ మాజీ వార్డు సభ్యులు రాగటి బాబు గుండారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ అశోక్ రెడ్డి ఆవుల మహేందర్ భీంరెడ్డి రాజిరెడ్డి మున్నూరు కాపు నియోజకవర్గ కన్వీనర్ గాజుల వెంకటేశ్వర్లు వేల్పుల లక్ష్మీనారాయణ నంగునూరి కిరణ్ కొంకేటి పరశు రాములు జేరిపోతుల శ్రీనివాస్ జేరిపోతుల మహేందర్ నక్క యాదగిరి అందే బాబు వేల్పుల మల్లయ్య జేరిపోతుల పోచయ్య జంగిడి చంద్రయ్య జనార్దన్ మల్లేశం వేల్పుల రాయమల్లు పొన్నాల స్వామి మాలోతు సీతారాం నాయక్ రచూరి మల్లేశం మాలోతు మోతిరం నాయక్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రైతుల సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



కొత్తగూడెం న్యూస్ రిపోర్టర్ ,ఆగస్టు 02(జనసముద్రం న్యూస్) కొత్తగూడెం ( ) కొత్తగూడెం నియోజకవర్గంలోని నర్సింహసాగర్, రేగళ్లతో పాటు పలు గ్రామాలకు చెందిన రైతులు ఎదుర్కుంటున్న సమస్య లను టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు గారు జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్ళి చర్చించారు. ఈ సందర్భంగా నాగా సీతారాములు గారు కలెక్టర్ గారితో మాట్లాడుతు కొత్తగూడెం నియోజకవర్గ రైతుల సమస్యలను పరిష్కరించి, బాధిత రైతులకు న్యాయం జరిగేలా చూడాలని, ఇప్పటికి కొందరికి పాసు పుస్తకాలు రాక ఇబ్బంది పడుతున్న విషయాన్ని గుర్తించి వారికి పాసు పుస్తకాలు అందించి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న పథకాలు అందేలా చూడాలని కోరారు. దీనిపై కలెక్టర్ జితీష్ పాటిల్ గారు సానుకూలంగా స్పందించి త్వరలోనే పరిష్కారం చూపుతానన్నారు.

# తాటిచెట్టుపైన వ్యక్తి సూసైడ్



మునగాల ప్రతినిధి ఆగస్టు 02(జనసముద్రం న్యూస్)

మునగాల మండలం ముకుందాపురం గ్రామానికి చెందిన దేశగాని వెంకటేశం తాటిచెట్టుపైన ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ క్రమంలో మృతదేహన్ని కిందికి దించేందుకు స్థానికులు ఏర్పాట్లు చేశారు. ఈ క్రమంలో పైన ఉన్న వ్యక్తికి సహాయం చేసేందుకు మరో వ్యక్తి పైకి ఎక్కుతుండగా మృతదేహం అతడి మీద పడడంతో తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో ప్రజలంతా భయాందోళనకు గురయ్యారు. వెంటనే చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

## నిరుపేద సంచార జాతుల, మందుల కులం, యార్వ రాము కుటుంబానికి 25 కేజీ ల బియ్యం సహాయం చేసినా బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి శాంతన్ రామరాజు,అన్న



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఆగస్టు 2 మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో 14 వ వార్డ్ కు, గత 3 రోజుల క్రితం అప్పుల బాధతో ఆత్మ హత్య చేసుకున్న నిరుపేద, కుటుంబానికి చెందినా లియార్వా రాము కుటుంబానికి టి పి సి సి ఓ బి సి స్టేట్ జాయింట్ కోఆర్డినేటర్ పింద్రాల రాందాసు ద్వారా విషయాన్ని తెలుసుకుని, 25 కేజీల బియ్యం సహాయం చేసి ధనగుణాన్ని చాటుకున్న బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి శాంతన్ రామరాజు ఈ కార్యక్రమంలో టి పి సి సి ఓ బి సి స్టేట్ జాయింట్ కోఆర్డినేటర్ పింద్రాల రాందాసు, మందుల కుల సంగం యూత్ నాయకులు, పి కుమార్, ఎల్లయ్య,విజయ్,శ్రీకాంత్, భూపాల్, రాము మహిళలు, మాణిక్యం, సరస్వతి తది తరులు పాల్గోన్నారు

# సుధన నపల్లి గ్రామంలో విద్యుత్ షాక్ తో ఎద్దు మృతి



జనసముద్రం ఆగస్టు 2 (డోర్నకల్ డివిజన్) మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలోని సుధననపల్లి గ్రామంలో విద్యుత్ షాక్ తో ఎద్దు మృతి చెందింది ఈ ఎద్దు వయసు సుమారు 9 సంవత్సరాలు ఉంటుందని గ్రామస్తులు నిర్ధారించారు. ఎద్దు హైటు5.8 ఉంటుంది. సుధన పల్లి పెల్లి గ్రామానికి చెందిన తోట విష్ణు అనే రైతు ఈ ఎద్దును గత ఎనిమిది సంవత్సరాల ఉంటుంది. సుమారు శుక్రవారం మధ్యాహ్నం 1:30 సమయంలో విద్యుత్ శాఖతో ఎద్దు మృతి చెందినట్లుగా గ్రామస్తులు నిర్ధారించారు. ఈ ఎద్దు మృతి చెందడం పట్ల గ్రామస్తులు చాలా బాధగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇలాంటి ప్రమాదాలు జరగకుండా విద్యుత్ అధికారులు చర్యలు తీసుకోవాల్సిందిగా గ్రామస్తులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలోసుధననపల్లి గ్రామస్తులుఅక్కనపల్లి లింగయ్య, మద్దెల వీరన్న, మేకల కృష్ణయ్య, నూనె నాగన్న, రొట్టెల కొరవల్లి , ఇష్టం దశరథ, తలగం ప్రభాకర్, ఎస్కే షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# నాగార్జునసాగర్ లో జరిగే సదస్సు గోడపత్రాలు ఆవిష్కరణ




యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు.02,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భువనగిరి:- ఈనెల 10,11న నాగార్జునసాగర్ లో నిర్వహించే వినియోగదారుల సంఘాల సమాఖ్య చైతన్య సదస్సుకు సంబంధించిన గోడ పత్రికలు శుక్రవారం రోజున రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏలె వెంకటేశం ఆవిష్కరించారు.ఆయన మాట్లాడుతూ ఈ నెలలో నాగార్జునసాగర్ లో నిర్వహించే వినియోగదారుల సంఘాల సమాఖ్య చైతన్య సదస్సు దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సోమయ్య,యాదాద్రి జిల్లా బాధ్యులు వెంకటేష్,అంజయ్య,బాలేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ తీర్పు హర్షణీయం

## అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసిన మండల కాంగ్రెస్, అంబేద్కర్ సంఘ నాయకులు



చొప్పదండి(జనసముద్రం న్యూస్)ఆగస్టు.02,: సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చిన నేపథ్యంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రజా ప్రభుత్వం సంపూర్ణ మద్దతు ప్రకటించిన సందర్భంగా మండల కాంగ్రెస్ శ్రేణులు, అంబేద్కర్ సంఘ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ వర్గీకరణతో పాటు వారు ఆర్థికంగా సామాజికంగా ఎదగడానికి అన్నిరకాల చర్యలు చేపట్టిందని గుర్తు చేశారు.

# చిన్నపిల్లల మధ్య కేక్ కట్ చేసి మోతిలాల్ ఫౌండేషన్ మొదటి వార్షికోత్సవ

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జన సముద్రం న్యూస్ ఆగస్టు 2

మోతిలాల్ ఫౌండేషన్ మొదటి వార్షికోత్సవ సందర్భంగా హెూమ్ డి చిన్నపిల్లల మధ్య కేక్ కట్ చేసి వారికి ప్రేమ విందు ఏర్పాటు చేయడం జరిగింది ఫౌండేషన్ చైర్మన్ ఫౌండర్ బానోతు మోతిలాల్ మాట్లాడుతూ గడచిన సంవత్సరం అంతా అనేక సామాజిక కార్యక్రమాలు చేసాం విధివరాలకు వృద్ధులకు ఆహార పంపిణీ అల్లాగనే వారికి నిత్యవసర సరుకులు పంపిణీ చేశాము ఇంకా రాబోయే రోజుల్లో అనేక కార్యక్రమాలు చేస్తాం పత్రిక మిత్రులు అందరికీ హృదయపూర్వక వందనాలు ఫౌండేషన్ తరపున తెలియపరుస్తున్నాము




Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram